NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త
APTEL/2009/31957 తెలుగు దినపత్రిక
తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, శుక్రవారం 27-09-2024 సంపుటి : 15 సంచిక : 93, పేజీలు 12 వెల : 4/-




3 లో..

**ఎస్ఎంఇ ఎగుమతిదారులకు మద్దతు.. ఎఫ్ఐఇఒతో స్టెన్ భాగస్వామ్యం**



3 లో..

**రూ.15 లక్షల కోట్లకు పసిడి తనఖా వ్యాపారం**

## సిరిసిల్లను మరో తిర్పూర్ చేయాలని
# సంకల్పించాం..
## కానీ ఈ పిచ్చోడికి అర్థం కాదు : కేటీఆర్

రాష్ట్రం ఏర్పడ్డాక ఎనిమిదేండ్ల పాటు సిరిసిల్ల నేతన్నలను అన్ని రకాలుగా ఆదుకుని, చేతి నిండా పని కల్పించామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. సిరిసిల్లను మరో తిర్పూర్ చేయాలని సంకల్పించాం.. కానీ ఈ పిచ్చోడికి అర్థం కావడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.



వార్త 2లో

## అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో
# సీఎం ఫోటోలు..

- ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం
- రేవంత్ ఫోటో నమునా విడుదల
- ఈ ఫోటోనే ఉంచాలని ఆదేశం

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

ప్రభుత్వం ఫైనల్ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించాలని కాంగ్రెస్ సర్కార్ ఆదేశించింది. అక్టోబర్ 7వ తేదీలోపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి కొత్త ఫోటో ఏర్పాటు చేయాలని కోరింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, డివిజన్, మండల అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ఫోటో నమూనాను కూడా విడుదల చేస్తూ ప్రభుత్వం కార్యాలయాల్లో సీఎం పెట్టాలని తెలిపింది. ఇప్పటికే కొందరు నాయకులు ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం ఫోటో లేదనే వాదనపై ప్రభుత్వం స్పందించింది. దీంతో వచ్చే నెల 7వ తేదీ వరకు గడువు ఇస్తూ ఆదేశించింది. అన్ని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. కొత్త ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు పూర్తి అయిన ఇప్పటి వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో లేకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ సర్కార్ సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను అన్ని ప్రభుత్వ కార్యాయాల్లో సీఎం ఫోటోను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ అక్టోబర్ 7వరకు గడువు ఇచ్చింది.



## తిరుమల లడ్డూను అపవిత్రం చేసిన వారు తిరిగి అక్కడికి వెళ్లొద్దు

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి



ఫైర్ బ్రాండ్, బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ మరోసాని సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. తిరుమల లడ్డూ పవిత్రత గురించి ఆయన మాట్లాడారు. తిరుమల లడ్డూను అపవిత్రం చేసిన వారి తిరిగి అక్కడికి వెళ్లొద్దని స్పష్టం చేశారు. వారు తిరుమల వెళితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందని హెచ్చరించారు. లడ్డూను అపవిత్రం చేసిన వారు తిరుమల వెళితే హిందువులు అంతా ఏకమై వారిని హతమారుస్తారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. హిందువుల మనోభావాలు అందరూ గౌరవించాల్సిందేనని రాజా సింగ్ స్పష్టం చేశారు. ఇందులో సందేహానికి తావులేదని తేల్చి చెప్పారు. హిందువులను చులకన చేయడం, తప్పుగా మాట్లాడతారో వారికి ఇబ్బందులు తప్పవని తనదైన శైలిలో రాజా సింగ్ హెచ్చరించారు.

## ఈటీవీ బ్యూరో చీఫ్ ఆదినారాయణ మృతి
### సంతాపం తెలిపిన సీఎంలు చంద్రబాబు, రేవంత్

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

సీనియర్ జర్నలిస్ట్, ఈటీవీ హైదరాబాద్ బ్యూరో చీఫ్ టి.ఆది నారాయణ గురువారం ఉదయం అపార్టుమెంట్‌పై వాకింగ్ చేస్తుం డగా ప్రమాదవశాత్తు జారిపడ్డారు. దీంతో కుటుంబసభ్యులు ఆ యన్ను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొం దుతూ మృతిచెందారు. ఆదినారాయణకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సుమారు 25 ఏళ్లుగా ఈటీవీలో ఆయన పనిచేస్తున్నారు. కాగా, ఆయన మృతిపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ సంతాపం తెలిపారు. ఆదినారాయణ అకాల మరణం దిగ్భ్రాంతి కలిగించిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదినారాయణ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆదినారాయణ మృతిపట్ల ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కష్టపడి పనిచేశారన్నారు. నిజాయతీపరుడైన జర్నలిస్ట్‌గా సమాజంలో మార్పునకు ఎల్లప్పుడూ కృషి చేశారని కొనియాడారు. ఆదినారాయణ కుటుంబసభ్యులకు చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## చాకలి ఐలమ్మకు సీఎం రేవంత్ నివాళి..



హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమెకు నివాళులర్పించారు. గడీలపై గళమెత్తి భూపోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక అని కొనియాడారు. మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలుస్తున్న వీరనారి ఐలమ్మ పేరును కోఠి మహిళా విశ్వ విద్యాలయానికి పెట్టిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆమె వారసులకు సముచిత గుర్తింపును కల్పించామని సిఎం రేవంత్ అన్నారు.

## కేటీఆర్‌పై మండిపడ్డ మంత్రి సీతక్క..

హైదరాబాద్ : నీలగిరి వార్త ప్రతినిధి

అమృత్ టెండర్లలో అక్రమాలు జరిగాయన్న కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క మండిపడ్డారు. అమృత్ అనేది కేంద్ర పథకమని చెప్పారు. తప్పులు జరిగితే కేంద్రమే చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సీఎం బంధువుగా ఆరోపిస్తున్న సృజన్ రెడ్డి ఎమ్మెల్సీ కవితతో కలిసి లిక్కర్ వ్యాపారం చేశారన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ గవర్నర్

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తిరుమల తిరుపతి దేవస్థానానికి వెళ్లి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. గురువారం తెల్లవారుజామున తోమాల, అర్చన సేవల్లో గవర్నర్ జిష్ణుదేవ్ పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం గవర్నర్‌కు ఆలయ పూజారులు రంగనాయకుల మంటపంలో వేదాశీర్వచనం అందించారు. ఆ తర్వాత అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో శ్రీవారి భక్తుల రద్దీ సాధారణంగా కొనసాగుతుండగా 6 కంపార్టుమెంట్లలో భక్తులు స్వామి వారి దర్శనం కోసం వేచి ఉన్నారు. ఇక శ్రీవారి సర్వదర్శనం కోసం 8 గంటల సమయం పడుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా, బుధవారం శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.50 కోట్లు వచ్చిందని టీటీడీ అధికారులు వెల్లడించారు.



## చెరువులో విలాస భవనం
### బాంబుల ద్వారా అక్రమ కట్టడాన్ని నేలమట్టం

సంగారెడ్డి, నీలగిరి వార్త ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మధిర గ్రామం కుతుబ్‌శాయి పేట్ గ్రామంలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు అక్రమ నిర్మాణాన్ని గుర్తించారు. కొందరు వ్యక్తులు చెరువులోనే బహుళ అంతస్తుల భవనం కట్టడంతో చర్యలు తీసుకున్నారు. బాంబుల ద్వారా అక్రమ కట్టడాన్ని నేలమట్టం చేశారు. ఈక్రమంలో బాంబులు పేలి శిథిలాలు ఎగిరిపడటంతో ఇద్దరికి గాయాలయ్యాయి. సికింద్రాబాద్‌కు చెందిన వ్యక్తి 12 సంవత్సరాల క్రితం మల్కాపురం పెద్దచెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఈ భవనాన్ని నిర్మించారు. నీళ్లలో అడుగుపెట్టకుండా లోనికి వెళ్లడానికి కొంత దూరం నుంచే మెట్లు కట్టారు. యజమాని కుటుంబ సభ్యులు వారాంతాల్లో వచ్చి ఇక్కడ సేదతీరుతూ ఉండేవారు.

## రిజర్వేషన్ల రద్దు బిజెపి లక్ష్యం
### మాజీ మంత్రి పి.చిందంబరం వ్యాఖ్య

న్యూఢిల్లీ, నీలగిరి వార్త ప్రతినిధి

రిజర్వేషన్లను పూర్తిగా రద్దు చేసేందుకు కాషాయ పార్టీ వెనకాడదని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి.చిందంబరం వ్యాఖ్యానించారు. ఎప్పటికైనా బిజెపి రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, కేంద్రంలో భాజపా సర్కార్‌పై .చిందంబరం తీవ్ర ఆరోపణలు చేశారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం ప్రమాదంలో ఉందని.. భాజపా మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని కాంగ్రెస్ ఎన్నికల ముందు ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై అడిగిన ప్రశ్నకు చిదంబరం స్పందించారు. రాజ్యాంగాన్ని భాజపా కచ్చితంగా సవరిస్తుంది. అందుకోసం వారు ప్రయత్నిస్తున్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు విఘాతం కలిగిస్తుందని ఆరోపించారు. డిజిటల్ లావాదేవీలు భారత్ సాధించిన పురోగతిని ఉద్దేశిస్తూ మోదీ సర్కార్‌ను చిదంబరం అభినందించారు. నగదు అవసరం లేకుండా డిజిటల్ విధానంలో పేమెంట్లు జరుగుతున్నాయి. ఇది అభినందించదగిన విషయం. అయితే.. జర్మనీ, యూరప్‌లలో పూర్తిగా నగదురహిత సమాజం ఏర్పడలేదు.



## సిరిసిల్లను మరో తిర్పూర్ చేయాలని సంకల్పించాం..

### కానీ ఈ పిచ్చోడికి అర్థం కాదు : కేటీఆర్

రాజన్న సిరిసిల్ల : నీలగిరి వార్త ప్రతినిధి

రాష్ట్రం ఏర్పడ్డాక ఎనిమిదేండ్ల పాటు సిరిసిల్ల నేతన్నలను అన్ని రకాలుగా ఆదుకుని, చేతి నిండా పని కల్పించామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. సిరిసిల్లను మరో తిర్పూర్ చేయాలని సంకల్పించాం.. కానీ ఈ పిచ్చోడికి అర్థం కావడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగినట్టు తెలంగాణలో ఆత్మహత్యలు జరగొద్దని చెప్పి ఎనిమిదేండ్ల పాటు 3,312 కోట్ల ఆర్డర్లు సిరిసిల్లకు ఇచ్చారు కేసీఆర్. దీంతో ఆత్మహత్యలు బంద్ అయ్యాయి. ఆదాయం డబుల్ అయింది. ఈ క్రమంలోనే ఆధునీకరణ వైపు ఆలోచనలను చేస్తూ సిరిసిల్లను మరో తిర్పూర్ చేయాలని సంకల్పించారు కేసీఆర్. రెండు మూడు బస్సుల్లో తమిళనాడులోని తిర్పూర్, కోయంబత్తూరుకు నేతన్నలను పంపించాం. ఎందుకంటే మరో తిర్పూర్ మాదిరిగా సిరిసిల్లను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో. జీతాలు డబుల్ అయి, ఆత్మహత్యలు ఆగి ఇప్పుడిప్పుడు ముఖం తెలివికి వస్తున్న సమయంలోనే మా ప్రభుత్వం పోయి దిక్కుమాలిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది అని కేటీఆర్ తెలిపారు.

### నీవు ఓ పిచ్చోడివి అని చెప్పాను..

దిక్కుమాలిన ప్రభుత్వం అని ఎందుకు అంటున్నాను అంటే.. వారికి బుర్ర లేదు. నా మీద కోపంతో.. ఆ కక్షను సిరిసిల్ల ప్రజలు, నేతన్నల మీద తీర్చుకుంటున్నారు రేవంత్. మొత్తం బతుకమ్మ చీరలు ఆర్డర్లు బంద్ చేశారు. బతుకమ్మ చీరల్లో కుంభకోణం లంబకోణం జరిగిందని డైలాగ్‌లు కొట్టారు. ఎంక్వైరీ చేసుకోమని శాసనసభా వేదికగా చెప్పాను. సూరత్ నుంచి తీసుకొచ్చారని సీఎం సన్నాయి నొక్కులు నొక్కబోతే.. మొదటి ఏడాది కొంత తెచ్చాం.. ఆ రోజున్న డైరెక్టరే, ఇప్పుడు సెక్రటరీగా ఉన్నారు. ఎంక్వైరీ చేసుకోమని చెప్పాను. కానీ ముందుకు రాలేదు. కుంభకోణం లేదు.. లంబకోణం లేదు.. నీవు ఓ పిచ్చోడివి అని చెప్పాను. నిజంగానే పిచ్చోడు.. తెల్వదు ఆయనకు. తెల్వది అన్న విషయం కూడా ఆయనకు తెల్వదు. చెప్తే వినడు. నేత కార్మికులు మళ్లీ చనిపోతున్నారని గుర్తు చేశాను. ఆత్మహత్య చేసుకున్న 22 మంది చేనేత కార్మికుల జాబితా ఇచ్చాను. మనసుంటే సాయం చేయమని చెప్పాను. ఇంత వరకు స్పందన లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

### ఆర్డర్లు డబుల్ ఇవ్వాలి కదా..

ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒక్కటే డిమాండ్ చేస్తున్నాను. మీ ప్రభుత్వం వచ్చాక పెద్ద పెద్ద మాటలు నరికారు మంత్రులు, స్థానిక నాయకులు. చేనేత కార్మికులకు 365 రోజులు ఉపాధి కల్పిస్తామన్నారు. నాలుగైదు రోజులైతే 11 నెలలో అడుగు పెడుతుంది ఈ ప్రభుత్వం. మరి ఈ కాలంలో ఏం సాధించారు. మా ప్రభుత్వంలో మొత్తం తొమ్మిదిన్నరేండ్లలో సిరిసిల్లకు 3,312 కోట్ల ఆర్డర్లు ఇచ్చాం. మరి మీరు 365 రోజులు ఉపాధి కల్పించాలని అనుకున్నారు కదా.. ఆర్డర్లు డబుల్ ఇవ్వాలి కదా. నోటికొచ్చినట్టు మాట్లాడటం సరికాదు. తెలిసీ తెలియని కాంగ్రెస్ సన్నాసుల మాటలకు ఆగం కావొద్దు. మీ తరపున కొట్లాడుతాం.. మీరు కూడా పోరాటానికి ముందుకు రావాలి. వారి ఎత్తుగడలకు ఆగం కాకండి అని కేటీఆర్ సూచించారు.

## అపవిత్రం చేసిన వారే తిరుమలకు వెళతారా

### హిందువుల మనోభావాలు దెబ్బతీసి డ్రామాలా

### బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

తిరుమల లడ్డూను అపవిత్రం చేసిన వారు తిరిగి అక్కడికి వెళ్లడం ఎందుకని జగన్ తిరుమల యాత్రపై బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తిరుమల లడ్డూ పవిత్రత గురించి ఆయన మాట్లాడారు. వారు తిరుమల వెళితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందని హెచ్చరించారు. లడ్డూను అపవిత్రం చేసిన వారు తిరుమల వెళితే హిందువులు అంతా ఏకమై వారిని హతమారుస్తారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. హిందువుల మనోభావాలు అందరూ గౌరవించాల్సిందే నని రాజా సింగ్ స్పష్టం చేశారు. ఇందులో సందేహానికి తావులేదని తేల్చి చెప్పారు. హిందువులను చులకన చేయడం, తప్పుగా మాట్లాడతారో వారికి ఇబ్బందులు తప్పవని తనదైన శైలిలో రాజా సింగ్ హెచ్చరించారు. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని రాజా సింగ్ సూచించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లడ్డూ నాణ్యతపై ఏపీ సర్కార్ సిట్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. సిట్‌తోపాటు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని రాజా సింగ్ కోరారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ఆలయాలను పరిరక్షించాలని అభిప్రాయ పడ్డారు. అదేవిధంగా దేవదాయ ధర్మదాయ శాఖకు చెందిన భూములను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. లేదంటే అవి యథేచ్ఛగా ఆక్రమణకు గురి అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. హిందు సంస్కృతి, సంప్రదాయాల ను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని గుర్తుచేశారు. తెలుగు రాష్ట్రాల్లో అన్య మతస్తుల ప్రచారం గురించి రాజా సింగ్ గుర్తుచేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రాల వద్ద అన్య మతస్తుల సంచారం ఆందోళన కలిగిస్తోందని వివరించారు. తిరుపతితోపాటు శ్రీశైలంలో అన్య మతస్తుల గురించి వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. మత మార్పిడి చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా చోట్ల అన్య మతస్తుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. డబ్బులు, ఇతరత్రా ఇస్తామని చెప్పి హిందువుల మత మార్పిడి చేస్తున్నారని వివరించారు. మతం మారిన వారిలో బలహీన వర్గాలే ఎక్కువ మంది ఉన్నారని గుర్తుచేశారు.

## బిసి హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

### మంత్రికి ఏఐఎస్ఎఫ్ నేతల వినతి పత్రం

అనంతపురం, **నీలగిరి వార్త ప్రతినిధి**

రాయదుర్గం నియోజకవర్గంలో బిసి హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితమ్మ కు వినతి పత్రం ఇచ్చారు. మంత్రి గురువారం రాయదుర్గం పర్యటించిన సందర్భంగా మంత్రిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. మంత్రి వెంట మాజీమంత్రి, ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు కూడా ఉన్నారు. బీ సీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, సొంత భవనాలను ఏర్పాటు చేయాలనీ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా 8 బీసీ హాస్టల్స్ ఉండగా 6 హాస్టల్ లకు సొంతభవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న మెస్ ఛార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని కోరారు. శిథిలావస్థలో గల ప్రభుత్వ హాస్టల్ లకు సొంత భవనాలు కేటాయించి,వాటి మరమ్మత్తుల కోసం నిధులు విడుదల చేయాలన్నారు. గుమ్మగట్ట మండలం గోనబావి గ్రామంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన బిసి మహిళా గురుకుల పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు 2500 పెంచాలన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ ఆదినారాయణ మృతి

### వాకింగ్ చేస్తూ. కిందపడి హఠాన్మరణం

### సంతాపం తెలిపిని ఇరు రాష్ట్రాల సిఎంలు, మంత్రులు

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

సీనియర్ జర్నలిస్ట్,ఈటీవీ హైదరాబాద్ బ్యూరో చీఫ్ ఆదినారాయణ మృతి చెందారు. గురువారం ఉదయం అపార్టుమెంట్‌పై వాకింగ్ చేస్తుండగా ఆదినారాయణ ప్రమాదవశాత్తు జారిపడ్డారు. దీంతో కుటుంబసభ్యులు ఆయన్ను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆదినారాయణకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సుమారు 25 ఏళ్లుగా ఈటీవీలో ఆయన పనిచేస్తున్నారు.ఆదినారాయణ మృతిపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, మాజీ సిఎం కెసిఆర్ తదితరులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ సంతాపం తెలిపారు. ఆదినారాయణ అకాల మరణం దిగ్భ్రాంతి కలిగించిం దని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదినారాయణ కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆదినారాయణ మృతిపట్ల ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కష్టపడి పనిచేశారన్నారు. నిజాయతీ పరుడైన జర్నలిస్ట్‌గా సమాజంలో మార్పునకు ఎల్లప్పుడూ కృషి చేశారని కొనియాడారు. ఆదినారాయణ కుటుంబసభ్యులకు చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో అనుభవం కలిగిన జర్నలిస్ట్ ఆదినారాయణ మరణం బాధాకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. ఈటీవీ తెలంగాణ బ్యూరో చీఫ్ బాధ్యతల్లో ఉన్న ఆయనకు వర్తమాన రాజకీయాలు, ప్రజా సమస్యలపై ఎంతో అవగాహన ఉందని కొనియాడారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన కోలుకుంటారని ఆశించానని.. ఇంతలో మరణవార్త వినాల్సి వచ్చిందన్నారు. ఆదినారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆదినారాయణ హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. బాధాతప్త హృదయంతో ఆయనకు నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండున్నర దశాబ్దాలుగా ఈటీవీలో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నిబద్ధత గల జర్నలిస్ట్‌ను కోల్పోయాం. ఆదినారాయణ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని లోకేశ్ పేర్కొన్నారు. బిజెపి నేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి తదితరులు సంతాపం ప్రకటించారు. ఆదినారాయణ మఅతి పట్ల మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు సంతాపం తెలిపారు. చిన్న వయస్సులోనే ఆయన మరణించడం చాలా బాధాకరమని కేటీఆర్ అన్నారు. ఆయన అకాల మరణం చాలా బాధించిందని హరీశ్ రావు తెలిపారు. ఆదినారాయణ మరణం పట్ల మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. పొన్నం ప్రభాకర్, తుమ్మల సంతాపం ప్రకటించారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సైతం సంతాపం తెలిపారు.

## పోర్ట్ హాస్పిటల్ ప్రైవేటీకరణపై ఆగ్రహం






### టెండర్లను వెంటనే రద్దు చేయాల్సిందే

### ప్రతులను దగ్గం చేసి సిఐటియు ఆందోళన

విశాఖపట్టణం, నీలగిరి వార్త ప్రతినిధి

పోర్ట్ హాస్పిటల్ ప్రైవేటీకరణకు ఇచ్చిన టెండర్స్ ను రద్దు చేయాలని హాస్పిటల్ వద్ద గురువారం ఉదయం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టెండర్స్ ప్రతులను దగ్ధం చేశారు. సిఐటియు ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి బి.జగన్ మాట్లాడుతూ పోర్టు ఏర్పడి 50సంవత్సరాల తరువాత వచ్చిన లాభాలతో పోర్టు గో÷-డలెన్ జూబ్లీ హాస్పిటల్ 150 పడకల సామర్థ్యంతో సమర్ధవంతంగా పోర్టు డాక్ అధికారులకు, ఉద్యోగులకు, కార్మికులకు, రిటైర్ అయిన కార్మికులకు, ఫ్యామిలీ పెన్షనర్లకు, పూల్ కళాశీలకు, సిహెచ్డి క్యాజువల్ కార్మికులకు మరియు సిఐఎస్ఎఫ్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు దశాబ్దాల తరబడి 35వేల కుటుంబాలకు సేవలందిస్తున్నదని తెలిపారు. పోర్టు ఈ సంవత్సరం రూ.386 కోట్లు లాభం వచ్చిందని, అలాగే రూ.171 కోట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు కట్టామని చెప్పారు. రిజర్వ్ ఫండ్ కూడా ఉన్నాయి కాబట్టి పోర్టు సోంత నిధులతో అభివఅద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు వారి చేతుల్లోకి వెళితే తిరిగి పోర్టు చేతుల్లోకి వచ్చే అవకాశం లేదని.. అప్పుడు వైద్యం వేలాదిమంది పోర్టు డాక్, పెన్షనర్ల, పూల్, కాజువల్ కుటుంబాలకు దూరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మొదట్లో బ్రహ్మాండంగా ఉంటుందని భ్రమ పెడతారు.. అనంతరం ఇది ఒప్పందంలో లేదు, అది ఒప్పందంలో లేదు, ధరల పెరిగాయి, ఇది వర్తించదు అది వర్తించదు, మీరు డబ్బులు చెల్లిస్తే గాని కుదరదని ఖరాఖండిగా చెబుతారని ధ్వజమెత్తారు. తమపై అదనంగా మోయలేని భారం పడుతుందన్నారు. కరోనా మహమ్మారి కాలంలో ప్రయివేట్ ఆసుపత్రులు ఎంతలా దిగజారి ప్రజలను దోచుకున్నాయో అందరి కళ్ళ ముందు ఇంకా మెదలాడుతూనే ఉందని గుర్తు చేశారు. ఇదే జరిగితే భవిష్యత్తులో వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. 90 ఏళ్ల విశాఖ పోర్టు చరిత్రలో ప్రత్యక్షంగా లేక పరోక్షంగా రాత్రనకా, పగలనకా చెమటోడ్చి పోర్టును ఈ ఉన్నత స్థితికి, అంతర్జాతీయ స్థాయికి తీసుకువచ్చిన ఉద్యోగ, కార్మిక, రిటైర్ అయిన కార్మికుల కుటుంబాలకు వైద్య ఖర్చులు తగ్గించాలన్న నెపంతో ప్రైవేట్ వారికి కట్టబెడతామన్న దుర్మార్గపు ఆలోచన విరమించుకోవాలని కోరారు. ఉద్యోగులు, కార్మికులు పొందే వైద్యాన్ని లాభనష్టాలు బేరీజు వేయడం దుర్మార్గమన్నారు. 'మెరుగైన వైద్యం అందించడం యాజమాన్యం బాధ్యత-పొందడం ఉద్యోగ, కార్మికుల హక్కు'. పోర్టుల హాస్పిటల్స్ విషయమై ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు అన్ని ఫెడరేషన్ల అభిప్రాయాలు తీసుకునే ముందుకు వెళతామని గతంలో హామీ ఇచ్చిన ఐపీఎ మాట తప్పిందని ఆరోపించారు. పోర్టులోనున్న కార్మిక సంఘాలన్నీ ఏకపక్షంగా పోర్టు హాస్పటల్ ను ప్రైవేటీకరించొద్దని స్పష్టంగా చెప్పాయన్నారు. ఏపీ హైకోర్టు కూడా హాస్పిటల్ విషయమై కార్మిక సంఘాల అభిప్రాయాలను తీసుకోవాలని చెప్పిందని గుర్తు చేశారు. కార్మికులు, కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా గో÷-డలెన్ జూబ్లీ హాస్పటల్ ప్రైవేటుకు ఇవ్వడానికి యాజమాన్యం ప్రభుత్వం ముందుకెళ్లడం చూస్తే ఎంత అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారో తెలుస్తోందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విశాఖ పోర్టు సొంత నిధులతోనే పోర్టు ఆసుపత్రిని అత్యంత మల్టీ-సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివఅద్ధి చేయాలని, స్పెషలిస్ట్ డాక్టర్లను, ల్యాబ్ లను, స్పెషలైజ్డ్ స్టాఫ్ ను, నాణ్యమైన మందులను పోర్టు సొంత నిధులతోనే అభివఅద్ధి చేసే చర్యలను చేపట్టాలని సిఐటియు కోరుతోందన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పోర్ట్ డాక్ లో ఎంఎ÷-లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సత్యనారయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి రామలింగేశ్వర రావు, ట్రీనాథ్,వి డి ఎల్ బి డాక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జక్కన్న, సత్యనారాయణ, బి.లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల వ్యవహారంతో అప్రమత్తం అయిన తెలంగాణ

### ఆలయాల్లో ప్రసాదాల నాణ్యతపై ఆరా

### విజయ నెయ్యినే వాడాలని దేవాదాయ శాఖ ఆదేశాలు

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందంటూ నిర్ధారణ అయిన నేపథ్యంలో తెలంగాణ దేవాదాయ శాఖఅప్రమత్తం అయ్యింది. రాష్ట్రంలో పలు ప్రధాన ఆలయాల్లోని లడ్డూల నాణ్యతపై టెస్టులు చేపట్టింది. ప్రముఖ దేవాలయాల్లోని నెయ్యి, ఇతర పదార్థాల శాంపిల్స్‌ను అధికారులు ల్యాబ్‌కు పంపించారు. అన్ని టెంపుల్స్‌లో తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇకపై ప్రసాదాల తయారీకి విజయ నెయ్యి, పాలనే వాడాలని దేవాదాయశాఖ ఆదేశాలు జారీచేసింది. భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం కావడంతో ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. అన్ని ఆలయాల్లో తనిఖీలు చేపట్టాలని దేవాదాయ శాఖ ఆదేశాలు జారీ చేసింది. లడ్డూలు, పులిహోర తయారీలో వాడే నెయ్యి, యాలకుల పొడి, జీడిపప్పు, చక్కెర పాకం, బూందీ ఇతర ముడి సరుకుల నాణ్యతను పరిశీలించాలని అధికారులను తెలంగాణ దేవాదాయ శాఖ ఆదేశించింది. దేవాదాయ శాఖ ఆదేశాలతో ఈవోలు ఆలయాల్లో తనిఖీలు చేపట్టారు. నెయ్యి శాంపిల్స్‌ను హైదరాబాద్ లోని ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపించారు. కొన్ని ఆలయాల్లో ప్రత్యేకంగా టెస్టింగ్ కమిటీల ఆధ్వర్యంలో లడ్డూలను తయారుచేస్తున్నారు. వేములవాడ, యాదగిరిగుట్ట, భద్రాచలం, బాసర, హనుమకొండ భద్రకాళి ప్రసాదాల్లో వినియోగిస్తున్న నెయ్యి, ఇతర పదార్థాలను పరీక్షల కోసం ఇప్పటికే హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు అధికారులు పంపించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రసాదంలో వినియోగిస్తున్న నెయ్యి శాంపిల్స్‌ను సేకరించి హైదరాబాద్‌లోని చర్లపల్లిలోని ల్యాబ్‌కు తరలించారు. యాదాద్రిలో పదేళ్లుగా మదర్?డెయిరీ నెయ్యి వాడకం జరుగుతోంది. నెలకు సుమారు 20 వేల నుంచి 25 వేల కిలోల నెయ్యిని వినియోగించడం జరుగుతుంది. భద్రాచలంలో ప్రసాదాల తయారీకి ప్రత్యేక కమిటీని నియమించారు. కాగా.. తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి ఘటన ఎంతటి దుమారం రేపిందో అందరికీ తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించారు. వైసీపీ హయాంలో శ్రీవారి లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు కలిసినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. తిరుమలలో కల్తీ నెయ్యి వాడకం, తిరుమలలో అపచారాలు జరిగాయని, అధికార దుర్వినియోగం జరిగిందని తదితర ఆరోపణలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు సంస్థను( సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.



NEELAGIRI VARTHA TELUGU DAILY నీలగిరి వార్త తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# డిపాజిట్ల సంక్షోభం

'బండికి రెండు చక్రాలు ఎలాగో బ్యాంకింగ్ రంగానికి డిపాజిట్లు, రుణాలు కూడా అటువంటివే. దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన బ్యాంకింగ్ రంగం సజావుగా సాగాలంటే డిపాజిట్లు, రుణాల నడక కూడా సక్రమంగా ఉండాలి.' కొద్ది రోజుల క్రితం రిజర్వు బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ అన్న మాటలివి! బ్యాంకింగ్ రంగం డిపాజిట్ల సంక్షోభం ఎదుర్కొంటోందంటూ వార్తలు వచ్చిన నేపథ్యంలో జరిగిన రిజర్వుబ్యాంకు బోర్డు సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డిపాజిట్లకు, రుణాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాలని, డిపాజిట్లుగా వచ్చిన నిధులను అవసరమైన వారికి రుణాలుగా ఇవ్వాలని




చెప్పారు. ఈ సమావేశానికి హాజరైన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ డిపాజిట్ల సేకరణ కోసం ఆకర్షణీయమైన, వినూత్న పథకాలను ప్రవేశ పెట్టాలని చెప్పడంతో పాటు, మరికొన్ని సూచనలు చేశారు. రిజర్వుబ్యాంకు తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం జూన్ 2023 నాటికి మొత్తం దేశీయ డిపాజిట్లు 4.8 శాతం తగ్గినట్లు నివేదిక పేర్కొంది. 1995 తరువాత వార్షిక డిపాజిట్లలో ఈ స్థాయి తగ్గుదల నమోదు కావడం ఇదే మొదటిసారి. గత ఏడాది 43.5 శాతంగా ఉన్న కరెంటు అకౌంట్, సేవింగ్స్ అకౌంట్ (సిఎఎస్ఎ) డిపాజిట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 41 శాతానికి తగ్గాయి. ఇది దాదాపుగా కరోనా వ్యాప్తికి ముందున్న సంవత్సరాలకు సమానం! రిజర్వు బ్యాంకుతో పాటు ఎస్‌బిఐ నివేదిక కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. రానున్న రోజుల్లో ఈ క్షీణత మరింతగా కొనసాగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ స్థాయిలో బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గడానికి దారితీసిన అసలైన కారణాలను రిజర్వుబ్యాంకు గానీ, ప్రభుత్వంగానీ గుర్తించిందా అన్నదే అసలైన ప్రశ్న!

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో (ఏప్రిల్ నెలలో) రిజర్వుబ్యాంకు విడుదల చేసిన నివేదిక ప్రకారమే మన దేశంలో పొదుపు గణనీయంగా పడిపోయింది. దేశంలోని కుటుంబాల నికర పొదుపు 47 ఏళ్ల కనిష్టానికి పడిపోయిందని ఆ నివేదికలో రిజర్వు బ్యాంకు పేర్కొంది. 2022లో దేశ జిడిపిలో 7.3 శాతంగా ఉన్న పొదుపు 2023లో 5.3 శాతానికి పడిపోయింది. బ్యాంకుల డిపాజిట్లతో పాటు స్టాక్స్‌ను కూడా పరిగణలోకి తీసుకుని ఈ పొదుపు లెక్కలను ఆర్‌బిఐ రూపొందించడం గమనార్హం. ఆ నివేదికలోనే కుటుంబాల అప్పులు గణనీయంగా పెరుగుతున్నాయని కూడా ఆర్‌బిఐ పేర్కొంది. 2023 ఆర్థిక సంవత్సరంలో ఈ రుణాల మొత్తం దేశ జిడిపిలో 5.8 శాతంగా ఉంది. 1970 తరువాత కుటుంబాల రుణం ఈ స్థాయిలో పెరగడం ఇది రెండోసారి! అప్పులు పెరిగితే కష్టపడి సంపాదించిందంతా దానిని తీర్చడానికే సరిపోతుందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక పొదుపు చేయడానికి అవకాశం ఎక్కడిది? ఒకప్పుడు పొదుపు చేయడమంటేనే వివిధ దేశాల్లోనే ప్రజలు భారత్‌ను గుర్తుచేసుకునే వారు. చుక్కలను దాటి పరుగులు తీస్తున్న ధరలు ఆ పరిస్థితిని మార్చివేస్తున్నాయి. కనీస అవసరాలను తీర్చుకోవడానికే సామాన్యులు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మార్కెట్ అధ్యయన సంస్థ కాంతర్ రెండు రోజుల క్రితం విడుదల చేసిన ఒక నివేదిక సామాన్యులపై ధరాఘాతం ఏ స్థాయిలో ఉందో తెలియచేస్తోంది. దేశ వ్యాప్తంగా వివిధ నగరాల్లో ఈ సంస్థ చేసిన అధ్యయనం ప్రకారం నిత్యావసరాల కోసం 2022వ సంవత్సరం ఏప్రిల్, మే, జూన్ ( త్రైమాసికం)లో చేసిన ఖర్చు కంటే ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో 18 శాతం అధికంగా భారతీయ కుటుంబాలు ఖర్చు చేశాయి.

# అడ్డగోలు పెట్రో దోపిడి..!

### భారత్‌లో హెచ్చు ధరలు కొనసాగింపు

### 70 డాలర్లకు తగ్గిన ముడి చమురు

### ప్రజలపై రూ.2 లక్షల కోట్ల భారం

### మరోవైపు ఎక్సైస్ సుంకం పెంపు..!

**న్యూఢిల్లీ :**

అంతర్జాతీయ ముడి చమురు ధరల్లో భారీ తగ్గుదల చోటు చేసుకుంటున్నప్పటికీ.. భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రం నింగిలోనే ఉన్నాయి. ప్రపంచ మార్కెట్‌లో ఈ ఏడాది ఏప్రిల్‌లో బ్యారెల్ ముడి చమురు ధర 92 డాలర్లుగా ఉండగా.. తాజాగా 70 డాలర్ల దిగువకు పడిపోయింది. సెప్టెంబర్ 9న ఏకంగా 69 డాలర్లుగా పలికింది. ఆరు నెలల్లో దాదాపుగా 20 శాతం ధరలు దిగివచ్చాయి. 2021 డిసెంబర్ నాటి కనిష్ట స్థాయిలో చమురు ధరలు పలుకుతున్నాయి. అయినప్పటికీ బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను హెచ్చు స్థాయిలోనే కొనసాగిస్తూ.. ప్రజల ఆదాయాలను సొమ్ము చేసుకుంటుంది. ముడి చమురుపై కేవలం 10 డాలర్లు తగ్గితే ఏడాదికి రూ.1.08 లక్షల కోట్లు ఆదా అవుతోంది. ఇటీవల దాదాపు 20 డాలర్లు పైనా తగ్గడంతో మోడీ సర్కార్ ఖజానాకు ఏడాదికి రూ.2 లక్షల కోట్లు పైనే సమకూరనుంది. అంటే ఆ మొత్తాన్ని ప్రజలపై అదనంగా భారం మోపినట్లు అవుతుంది. పెట్రోల్, డీజిల్ ధరలపై దేశ వ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం అవుతోన్న నేపథ్యంలో ఇటీవలి సార్వత్రిక ఎన్నికలకు రెండేళ్ల ముందు నుంచే ధరలను సవరించడం ఆపేసింది. పెంచిన ధరలను కొనసాగిస్తోంది. చివరి సారిగా 2022 ఏప్రిల్‌లో లీటర్ పెట్రోల్, డీజిల్ మీద నామమాత్రంగా రూ.2 ధర తగ్గించింది.

ప్రస్తుతం అనేక రాష్ట్రాల్లో లీటర్ పెట్రోల్ ధర రూ.100పైనా, డీజిల్ ధర రూ.90పైనే పలుకుతోంది. గ్లోబల్ మార్కెట్లో ముడి చమురు ధర నిలకడగా కొనసాగితే దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉందని ఇటీవల కేంద్ర చమురుశాఖ కార్యదర్శి పంకజ్ జైన్ అన్నారు. కానీ చమురు ధరలు దిగివచ్చినప్పటికీ కేంద్రం ఇప్పటికీ హెచ్చు ధరలను కొనసాగిస్తునే ఉంది. భారత్ తన చమురు అవసరాల్లో 88 శాతం దిగుమతులపైనే ఆధారపడుతోంది. ప్రపంచంలోని అతిపెద్ద ఇంధన వినియోగదారుల్లో భారత్ ఒకటిగా ఉంది. రష్యా ముడి చమురు ఇప్పటికీ తక్కువ ధరకే లభిస్తుందని కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పురి గత వారం స్వయంగా ప్రకటించారు. దాంతో రష్యన్ కంపెనీల నుంచి మరింత చమురును కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్-రష్యాల మధ్య నెలకొన్న భౌగోళిక అనిశ్చితుల వల్ల యూరప్ దేశాలు రష్యా చమురు దిగుమతిపై ఆంక్షలు విధించాయి. దాంతో రష్యా చమురు ధరను భారీగా తగ్గించడంతో పాటు రూపాయిల్లోనూ వాణిజ్యం చేసుకునేందుకు ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఇది భారత్‌కు చాలా కలిసివచ్చింది. ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముందు భారత్‌కు చమురు దిగుమతిలో రష్యా వాటా 1 శాతం కంటే తక్కువే ఉండేది. క్రమంగా అది పెరుగుతూ దాదాపు 40 శాతం వాటాకు చేరింది. పైగా రష్యా నుంచి చౌకగా చమురును దిగుమతి చేసుకుంటుంది. అయినప్పటికీ ఆ ప్రతిఫలాలను ప్రజలకు అందించక పోగా ఎక్సైస్ టాక్స్‌ను పెంచే యోచనలో ఉందని సంకేతాలు వస్తోన్నాయి. దేశంలోని అధిక చమురు ధరలు ప్రజల ఆదాయాలకు గండి కొడుతున్నాయి. మరోవైపు హెచ్చు ఇంధన ధరలు ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోస్తున్నాయి. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఎక్సైస్ టాక్స్‌ను మరింత పెంచి తన ఖజానాను భారీగా పెంచుకునే పనిలో పడటం గమనార్హం.




## ఎస్ఎంఇ ఎగుమతిదారులకు మద్దతు.. ఎఫ్ఐఇఒతో స్టైన్ భాగస్వామ్యం




**న్యూఢిల్లీ :**

అంతర్జాతీయ వాణిజ్యంలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు (ఎస్ఎంఇ) ఆర్థిక అవసరాలను తీర్చనున్నానమని ఆన్‌లైన్ ఫైనాన్సింగ్ సంస్థ స్టైన్ తెలిపింది. ఇందుకోసం వాణిజ్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఐఇఒ)తో భాగసామ్యం కుదర్చుకున్నట్లు తెలిపింది. ఈ ఒప్పందలో ఎఫ్ఐఇఒ డైరెక్టర్ జనరల్ అజరు సహారు, అధ్యక్షుడు అశ్వని కుమార్, స్టైన్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ నోయెల్ హిల్‌మాన్ పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 20 బిలియన్ల విలువైన ఇన్‌వాయిస్‌లకు ఆర్థిక సహాయం చేయడంలో మద్దతును అందిస్తున్నట్లు పేర్కొంది. ఈ భాగస్వామ్యం ఎస్ఎంఇలు తమ కార్యకలాపాలను విస్తరించటానికి, అంతర్జాతీయ అవకాశాలను చేజిక్కించుకోవడానికి మద్దతును అందించనుందని ఇరు సంస్థలు తెలిపాయి.

## ఎంజి హెక్టార్ స్నోస్టార్మ్ ఎడిషన్ ఆవిష్కరణ

**న్యూఢిల్లీ :**

జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా తన ఎంజి హెక్టార్ కొత్త స్నోస్టార్మ్ స్పెషల్ ఎడిషన్‌ను విడుదల చేసింది. దీని ప్రారంభ ధరను రూ.21.52 లక్షలుగా నిర్ణయించింది. దీంతో పాటు అస్టర్ ఎస్‌యువిలోనూ బ్లాక్‌స్టార్మ్ లిమిటెడ్ ఎడిషన్‌ను ఆవిష్కరించింది. దీని ఎక్స్‌షోరూం ధరను రూ.13.44 లక్షలుగా ప్రకటించింది. ఈ రెండు మోడళ్లు కూడా 5,6,7 సీట్లలో లభ్యం అవుతాయని ఆ కంపెనీ వెల్లడించింది.



NEELAGIRI VARTHA TELUGU DAILY నీలగిరి వార్త తెలుగు దినపత్రిక

## బిజినెస్..

## రూ.15 లక్షల కోట్లకు పసిడి తనఖా వ్యాపారం

### మూడేళ్లలో 50 శాతం పెరగొచ్చు

### ప్రభుత్వ రంగ బ్యాంక్‌లదే ఆదిపత్యం

### ఇక్రా రేటింగ్స్ రిపోర్ట్

**ముంబయి :**

దేశంలో బంగారం తనఖా వ్యాపారం అమాంతం పెరుగుతుందని.. భవిష్యత్తులో నూతన గరిష్టాలకు చేరనుందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి రూ.10 లక్షల కోట్లను అధిగమించనున్న ఈ తనఖా పరిశ్రమ.. 2027 మార్చి ముగింపు నాటికి ఏకంగా రూ.15 లక్షల కోట్లకు చేరనుందని అంచనా వేసింది. ఇక్రా రిపోర్ట్ వివరాలు.. బంగారం తనఖా వ్యాపారంలో ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల ఆధిపత్యం కొనసాగనుంది. ముఖ్యంగా పసిడి అభరణాల గ్యారంటీతో ఇచ్చే వ్యవసాయ రుణాలు పెరగనున్నాయి. 2024-25లో బ్యాంకింగేతర విత్త సంస్థలు (ఎన్‌బిఎఫ్‌సి)లు బంగారం రుణ పోర్టుపోలియో 17-19 శాతంగా పెరుగదల ఉండొచ్చు. అయితే గత నాలుగైదు ఏళ్లలో ఆయా సంస్థలు నమోదు చేసిన పెరుగుదల కొంత నెమ్మదించవచ్చు. కాగా.. ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల మార్కెట్ వాటా మరింత పెరగొచ్చు. ఎన్‌బిఎఫ్‌సిలు వాటా స్థిరంగా ఉండే అవకాశాలున్నాయి. పెరుగుతున్న బంగారం ధరలు తనఖా విలువను పెంచుతున్నాయి. ఆర్థిక సంవత్సరం 2020-21 నుంచి 2023-24 మధ్య బంగారం రుణాలు ప్రతీ ఏడాది సగటున 25 శాతం చొప్పున పెరిగాయి. ఈ విభాగంలో బ్యాంక్‌లు ఏకంగా 26 శాతం పెరుగుదలను సాధించగా.. ఎన్‌బిఎఫ్‌సిలు 18 శాతం వృద్ధిని కనబర్చాయి. పసిడి తనఖాతో ఇచ్చిన వ్యవసాయ రుణాల్లోనూ 26 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. 2024 మార్చి ముగింపు నాటికి బంగారం తనఖా రుణాల్లో ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు 54 శాతం వాటాను కలిగి ఉన్నాయి.



## ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు

### వెంకట్రామిరెడ్డికి షోకాజ్ నోటీసు

అమరావతి,

సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డికి ఏపీ సర్కార్ షోకాజ్ నోటీసు ఇచ్చింది. వెంకట్రామిరెడ్డి ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ నోటీసులు అందజేసింది. ఏపీ సచివాలయ సంఘం గుర్తింపు రద్దు ఎందుకు చేయకూడదో తెలియచేయాలంటూ జీఏడీ షోకాజ్ నోటీసు ఇచ్చింది. వెంకటరామిరెడ్డి అందుబాటులో లేకపోవటంతో అప్సా తరపున ప్రభుత్వానికి కార్యదర్శి కృష్ణ, ఇతర ఆఫీసుబేరర్లు సమాధానం ఇచ్చారు. వెంకట్రామిరెడ్డి వ్యక్తిగత హోదాలోనే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని ప్రభుత్వానికి అప్సా కార్యదర్శి, ఆఫీసు బేరర్లు వివరణ ఇచ్చారు. సచివాలయానికి వెలుపల చేసిన కార్యకలాపాల గురించి తమను ఎప్పుడూ సంప్రదించలేదని సాధారణ పరిపాలన శాఖకు వివరించారు. సంఘం అధ్యక్షుడిగా ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఉంటే ఆయనపైనే చర్యలు తీసుకోవాలని లేఖలో అప్సా ఆఫీసు బేరర్లు విజ్ఞప్తి చేశారు. ఒక వ్యక్తి గురించి సంస్థ గుర్తింపు రద్దు చేసే నిర్ణయం తీసుకోవద్దని ప్రభుత్వానికి అప్సా కార్యదర్శి కృష్ణ, ఇతర ప్రతినిధులు వినతి చేశారు. ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం నుంచి తప్పుకుంటున్నట్టు అప్సా ప్రధాన కార్యదర్శి పి.కృష్ణ ప్రకటించారు.

## మరోమారు తిరుమలను అపవిత్రం కానివ్వం

### జగన్ తిరుమల రాకపై స్వామిజీల అగ్రహం

తిరుపతి,

తిరుమల లడ్డూ వివాదంలో ఆరోపణలు, విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 28న తిరుపతికి వెళ్లనున్నట్లు వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో తిరుమలలో పలువురు స్వాములు నిరసనకు దిగారు. మరోమారు తిరుమలను అపవిత్రం కానివ్వమని అన్నారు. ఏ మొహం పెట్టుకొని జగన్ తిరుమలకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గో బ్యాక్ జగన్ అంటూ గురువారం అలిపిరి వద్ద శ్రీనివాస ఆనంద స్వామిజీతో పాటు పలువురు స్వాములు ఆందోళనకు చేపట్టారు. గో బ్యాక్ క్రిస్టియన్ జగన్ అంటూ ప్లే కార్డ్సతో నినాదాలు చేశారు.ముఖ్యమంత్రిగా ఉన్న ఐదు సంవత్సరాలు భార్యతో వచ్చి పట్టువస్త్రాలు సమర్పించని జగన్ ఇప్పుడు ఎందుకు తిరుమలకు వస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నో ఆలయాలపై దాడి జరిగినప్పుడు నోరు మెదపని జగన్ ఇప్పుడు ప్రెస్‌మీట్ ఎందుకు పెట్టారని నిలదీశారు. జగన్ తిరుమల పర్యటనను అడ్డుకుంటామని స్వాములు స్పష్టం చేశారు. తమపైన ఆయన వాహనాలు ఎక్కించుకొని తిరుమలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. జగన్ పర్యటన సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య ఉత్పన్నమైతే జగనే బాధ్యత వహించాల్సి వస్తుందని స్వాములు హెచ్చరించారు. మరోవైపు తిరుమలకు జగన్ వచ్చే రోజే అంటే ఈనెల 28న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాల్లో పూజల్లో పాల్గొనాలని వైసీపీ నేతలు, కార్యకర్తలకు జగన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వేంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, స్వామివారి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను,రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్దాలాడి, జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా సీఎం చంద్రబాబు అసత్య ప్రచారం చేశారు. తిరుమలను, తిరుమల లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేశారు. చంద్రబాబు చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో సెప్టెంబరు 28న పూజల్లో పాల్గొనాలని వైయస్సార్‌సీపీ పిలుపునిస్తోంది' అని జగన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అలాగే మాజీ సీఎం వైఎస్ జగన్ ఈనెల 28న తిరుపతికి వచ్చి అలిపిరి నడక దారిలో తిరుమల చేరుకుని 29న శ్రీవారిని దర్శించుకుంటారని సమాచారం.

## డిక్లరేషన్ ఇచ్చేందుకు జగన్ సిద్ధమేనా?

### అలా అయితేనే తిరుమలకు వెళ్లాలి
### బహిరంగంగా శ్రీవారి పట్ల భక్తిని చాటాలి
### ఉండి ఎమ్మెల్యే రఘురామ సూచనలు

భీమవరం

క్రైస్తవుడు అయిన జగన్మోహన్ రెడ్డి మెట్లు ఎక్కి కాలినడకన తిరుపతి ఎలా వెళుతున్నారని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగన్మోహన్ రెడ్డి క్రైస్తవుడు అనేది అందరికీ తెలిసిందే అని.. ఎవరైనా తిరపతి వెళ్లాలంటే నిబంధనలు పాటించాల్సిందే అని స్పష్టం చేశారు. మతపరంగా అన్యమతస్థుడు తిరుపతి వెళ్లాలంటే హిందూ మతం పట్ల అమితమైన విశ్వాసం ఉందని ఒక డిక్లరేషన్ ఇచ్చి వెళ్ళాలన్నారు. ఈ మేరకు జగన్ మోహన్ రెడ్డిపై రఘురామకృష్ణం రాజు ఘాటు వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. పాపపరిహారార్థం జగన్మోహన్ రెడ్డి చెంపలు వేసుకుని తిరుపతి లడ్డూను వాసన చూసి వదిలేయకుండా నిండు విశ్వాసంతో తిరుపతి లడ్డూను తినాలని అన్నారు. పాప పరిహారార్థం తప్పు చేసిన జగన్మోహన్ రెడ్డిని స్వామివారు తిరుపతికి పిలిచి నందుకు సంతోషిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి లడ్డూ ప్రసాదాన్ని అందరితో కలిసి స్వీకరించామన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత తిరుపతి లడ్డూ స్వచ్ఛమైన నేతితో చాలా అద్భుతంగా తయారుచేశారని చెప్పారు. భక్తులు లడ్డూ ప్రసాదంపై ఎటువంటి అపోహలు పడవలసిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని హిందూ దేవాలయాల్లో ఎటువంటి దోషాలు జరగకుండా హిందూ మనోభావాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రఘురామకృష్ణం రాజు పేర్కొన్నారు. తిరుమల లడ్డూ పవిత్రతకు భంగం వాటిల్లేలా చేసిన వైసీపీ తప్పును కప్పిపుచ్చుకునేందుకు కొత్త డ్రామాలకు తెరతీసింది. మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ ఇందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. రాజకీయాల్లోకి దేవుడ్ని లాగడమే కాకుండా తిరుమల ప్రతిష్టను సీఎం చంద్రబాబు దెబ్బతీశారని ఆరోపిస్తూ, పాపప్రక్షాళన పేరుతో జగన్ డ్రామాలు షురూ చేశారు. ఈనెల 28న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాల్లో పూజల్లో పాల్గొనాలని వైసీపీ నేతలు, కార్యకర్తలకు బుధవారం ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు.

## జగన్ తప్పిదాలను నిలదీయండి

### పేర్నినానికి మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరిక

విజయవాడ,

తిరుమల లడ్డూ వివాదంపై మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్నినాని చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. పేర్నినానిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కలుగులో ఉన్న ఎలుకలు మళ్లీ బయటకి వచ్చాయంటూ వ్యాఖ్యలు చేశారు. రవాణా శాఖ మంత్రిగా పని చేసి బందరు బస్టాండ్ అభివృద్ధి చేయలేదన్నారు. ఇప్పుడు పిచ్చి పిచ్చిగా వాగుతున్నారని.. పళ్లు రాలిపోతాయంటూ హెచ్చరించారు.మొన్న గుడివాడలో కొట్టినా నీకు సిగ్గు రాలేదా. ఈసారి బందరు ప్రజలే నిన్ను తరమి కొడతారు.

# జనసేనలో చేరిన బాలినేని, సామినేని





### కండువా కప్పి ఆహ్వానించిన పవన్ కళ్యాణ్

అమరావతి,

:వైసీపీకి ఇప్పటికే రాజీనామా చేసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి సహా మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, కిలారు రోశయ్యలు జనసేనలో చేరారు. మంగళగిరి జనసేన ప్రధాన కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ కండువా కప్పి నాయకులను స్వాగతం పలికారు. ఈ ముగ్గురితో పాటు వైసీపీ కీలక నాయకులు జనసేన పార్టీలో చేరారు. విజయనగరం జిల్లాకు చెందిన వైసీపీ నాయకులు అవనపు విక్రమ్, అవనపు భావన, ప్రకాశం జిల్లాకు చెందిన యాదాల అశోక్ బాబు, నాగులుప్పలపాడు జడ్పీటీసీ యాదాల రత్నభారతి పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు. కీలక నేతలు ఒకేసారి జనసేనలో చేరడంతో ఆ పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న వేళ.. కీలక నాయకులంతా వైసీపీని వీడి ఇతర పార్టీల్లో చేరుతున్నారు. ముఖ్యంగా బాలినేని శ్రీనివాసరెడ్డి, కిలారు రోశయ్య, సామినేని ఉదయభాను వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా పనిచేశారు. బాలినేని మంత్రిగానూ పనిచేశారు. వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డితో బాలినేనికి బంధుత్వం ఉంది. అయినప్పటికీ వైసీపీ అధ్యక్షుడి తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న బాలినేని ఆ పార్టీని కాదని జనసేనలో చేరినట్లు తెలుస్తోంది.బాలినేని, కిలారు, సామినేని బాటలోనే మరికొందరు నాయకులు పయనించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరో వారం రోజుల్లో కీలక నేతలు జగన్‌కు గుడ్‌బై చెప్పి జనసేనలో చేరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజీనామా చేసిన నాయకులు సైతం టీడీపీ, జనసేనలో చేరతారంటూ ప్రచారం జరుగుతోంది. పార్టీని వీడుతున్న వారిని బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఫలితం లేనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జగన్ వైఖరి నచ్చకపోవడంతోనే వీళ్లంతా పార్టీని వీడుతున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. కీలక నాయకులు పార్టీని వీడటంతో క్షేత్రస్థాయిలో కేడర్ సైతం జనసేనలోకి వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ముఖ్యంగా కీలక నేతల అనుచరులు మొదట పార్టీలో చేరుతుండగా.. దశలవారీ ద్వితీయ శ్రేణి నాయకులను పార్టీలోకి తీసుకురానున్నట్లు చర్చ జరుగుతోంది. జనసేనలో వైసీపీ కీలక నాయకుల చేరిక నేపథ్యంలో మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. బాలినేని శ్రీనివాస రెడ్డి, సామినేని ఉదయభాను, కిలారు రోశయ్యతో పాటు వారి అనుచరులు భారీ సంఖ్యలో పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ కార్యాలయం నిర్మాణ పనుల కారణంగా ఒక్కో నాయకుడి వెంట లోపలకు నలుగురిని మాత్రమే అనుమతించారు. భారీగా కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చిన తరుణంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# మూసీ పరివాహకంలో అధికారుల సర్వే

### అధికారుల సర్వేపై స్థానికుల ఆగ్రహం
### ఇక్కడి నుంచి తొలగిస్తే పోయేది లేదని హెచ్చరిక
### ఇంటింటి సర్వేతో మార్కింగ్ చేపట్టిన అధికారులు

హైదరాబాద్,

రాజధానిలో మూసీ నది పరివాహక ప్రాంతాల్లో ఉద్రిక్తత నెలకొంది. భారీ పోలీసు బందోబస్తు మధ్య అధికారులు సర్వే చేపట్టారు. మూడు జిల్లాల పరిధిలో మొత్తం 25 ప్రత్యేక సర్వే బృందాలు పర్యాటిస్తున్నాయి. హైదరాబాద్ జిల్లా పరిధిలో 16 బృందాలు, రంగారెడ్డి జిల్లాలో నాలుగు, మేడ్చల్‌లో 5 బృందాలు సర్వే చేస్తున్నాయి. నదీ గర్భంలోని నిర్వాసితుల నిర్మాణాల వివరాలను రెవెన్యూ అధికారులు అడిగి తెలుసుకున్నారు. మూసీ నదిలో ఉన్న బఫర్ జోన్‌లోని నిర్మాణాలకు మార్కింగ్ చేస్తున్నారు. చాదర్‌ఘాట్, మూసానగర్, శంకర్‌నగర్‌లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో అధికారులు సర్వే చేపట్టారు. హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఇది కొనసాగుతోంది. గోల్కొండ పరిధిలోని ఇబ్రహీంబాగ్ ప్రాంతంలోనూ సర్వే చేశారు. లంగర్‌హౌస్ డిఫెన్స్ కాలనీలో అధికారులు సర్వే చేస్తున్నారు. రివర్‌బెడ్‌లో నిర్మాణాలకు మార్కింగ్ చేస్తున్నారు. ఇప్పటికే 13 వేలకుపైగా ఆక్రమణలను ప్రభుత్వం గుర్తించింది. అర్హులైన పేదలకు పునరావాసం కల్పించేందుకు వివరాలు సేకరిస్తున్నారు. మూసీ సుందరీకరణలో భాగంగా నదీ పరిసరాల్లో సుమారు 40వేల ఇండ్లు చెదిరి పోనున్నాయి. కాగా, ప్రాణాలైనా ఇస్తాం కానీ.. హైడ్రా బుల్డోజర్లను రానిచ్చేది లేదంటూ మూసీ పరివాహక ప్రాంత వాసులు హెచ్చరించారు. తమకు డబుల్ బెడ్రూం ఇండ్లు అవసరం లేదని స్పష్టం చేసారు. రూపాయి రూపాయి పోగు చేసుకొని ఇల్లు కట్టుకున్నామని చెబుతున్నారు. మూసీ వెంట ఉన్నది అందరం లేబర్లమేనని, తమను తీసుకొని ఎక్కడో వేస్తే ఏం చేసుకొని బతకాలని ప్రశ్నించారు. డబుల్ బెడ్రూం అందజేసే పక్రియకు నెలల తరబడి సమయం పడుతుందని, అప్పటి వరకు తాము ఎక్కడ ఉండాలి, ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. ఇన్నేండ్లలో ఎప్పుడు ఇలాంటి మనసులేని సీఎంను చూడలేదని వాపోతున్నారు. రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పే రోజులు వస్తాయని హెచ్చరించారు. మరోవైపు ఆపరేషన్ మూసీ పనులు జోరందుకున్నాయి. మూసీ ప్రక్షాళనపై రాష్ట్ర సర్కార్ స్పీడ్ పెంచింది. మూసీ వద్ద ఉన్న ఆక్రమణలు తొలగించిన వెంటనే సుందరీకరణ పనులపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఇందులో భాగంగా మూసీ నిర్వాసితుల గుర్తింపు కోసం సర్వే కొనసాగుతోంది. పునరావాసం తర్వాతే ఇళ్ళు కూల్చివేయాలని సర్కార్ నిర్ణయించింది. అర్హులైన కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. మూసీ నదిని ఆక్రమణ నుంచి విడిపించేందుకు సర్కార్ చర్యలు చేపట్టింది. మూసి రివర్ బెడ్‌లో 2,166 ఇళ్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే అత్యధికంగా హైదరాబాద్ జిల్లా పరిధిలో ఆక్రమణలను అధికారులు గుర్తించారు. మరోవైపు మూసీ నివాసితుల ప్రాంతాల్లో ఉదయం నుంచి హైటెన్షన్ వాతావరణం నెలకొంది. మూసీ బాధితుల వివరాలు సేకరించడానికి అధికారులు రంగంలోకి దిగగా.. నివాసులు అడ్డుకుంటున్నారు. గురువారం ఉదయం మూసీ రివర్ బెడ్‌లో 25 ప్రత్యేక సర్వే బృందాలు చేరుకున్నాయి. ఒక్కో టీమ్‌లో తహసీల్దార్‌తో పాటు ఐదుగురు ఆఫీసర్లు ఉన్నారు. రివర్ బెడ్‌లో మొత్తం 2,166 ఇళ్లను అధికారులు గుర్తించారు. ఎఫ్‌టీఎల్ నిర్మాణాలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు.. బఫర్ జోన్‌లో నిర్మాణాలకు ఇళ్ళతో పాటు నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే పలు ప్రాంతాల్లో సర్వే కోసం వచ్చిన అధికారులను స్థానికులు అడ్డుకుంటున్నారు. దీంతో మూసీ నివాసితుల సర్వే అధికారులకు సవాల్‌గా మారింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఇళ్లను అధికారులు మార్క్ చేస్తున్నారు. మూసీ ఆక్రమణలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ దాన కిషోర్ తెలిపారు. ఈ నిర్మాణాలను తొలగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అయితే, ఇందుకోసం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఒక కార్యాచరణను రూపొందించినట్లు దాన కిషోర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంజూరు చేసి పునరావాసం కల్పిస్తామని ప్రకటించారు.

# సిరిసిల్ల నేతకు ఉరేసిన రేవంత్

### బతుకమ్మ ఆర్డర్లు బంద్ పెట్టారు
### నేతన్నల ఆత్మహత్యలు నిరోధించాం
### ఇప్పుడేమో మళ్లీ పాతరోజులు వచ్చాయ్
### బిఆర్ఎస్ నేత కెటిఆర్
### ఘాటు విమర్శలు

రాజన్న సిరిసిల్ల,

రాష్ట్రం ఏర్పడ్డాక ఎనిమిదేండ్ల పాటు సిరిసిల్ల నేతన్నలను అన్ని రకాలుగా ఆదుకుని, చేతి నిండా పని కల్పించామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. సిరిసిల్లను మరో తిర్పూర్ చేయాలని సంకల్పించాం.. కానీ ఈ పిచ్చోడికి అర్థం కావడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.ఉమ్మడి రాష్ట్రంలో జరిగినట్టు తెలంగాణలో ఆత్మహత్యలు జరగొద్దని చెప్పి ఎనిమిదేండ్ల పాటు 3,312 కోట్ల ఆర్డర్లు సిరిసిల్లకు ఇచ్చారు. దీంతో ఆత్మహత్యలు బంద్ అయ్యాయి. ఆదాయం డబుల్ అయింది. ఈ క్రమంలోనే ఆధునీకరణ వైపు ఆలోచనలను చేస్తూ సిరిసిల్లను మరో తిర్పూర్ చేయాలని కేసీఆర్ సంకల్పించారు . రెండు మూడు బస్సుల్లో తమిళనాడులోని తిర్పూర్, కోయంబత్తూరుకు నేతన్నలను పంపించాం. ఎందుకంటే మరో తిర్పూర్ మాదిరిగా సిరిసిల్లను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో. జీతాలు డబుల్ అయి, ఆత్మహత్యలు ఆగి ఇప్పుడిప్పుడు ముఖం తెలివికి వస్తున్న సమయంలోనే మా ప్రభుత్వం పోయి దిక్కుమాలిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది అని కేటీఆర్ తెలిపారు. నా మీద కోపంతో.. ఆ కక్షను సిరిసిల్ల ప్రజలు, నేతన్నల మీద తీర్చుకుంటున్నారు రేవంత్. మొత్తం బతుకమ్మ చీరలు ఆర్డర్లు బంద్ చేశారు. బతుకమ్మ చీరల్లో కుంభకోణం లంబకోణం జరిగిందని డైలాగ్‌లు కొట్టారు. ఎంక్వైరీ చేసుకోమని శాసనసభా వేదికగా చెప్పాను. సూరత్ నుంచి తీసుకొచ్చారని సీఎం సన్నాయి నొక్కులు నొక్కబోతే.. మొదటి ఏడాది కొంత తెచ్చాం.. ఆ రోజున్న డైరెక్టరే, ఇప్పుడు సెక్రటరీగా ఉన్నారు. ఎంక్వైరీ చేసుకోమని చెప్పాను. కానీ ముందుకు రాలేదు. కుంభకోణం లేదు.. లంబకోణం లేదు..

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శుక్రవారం 27-09-2024





## ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్



ఎమ్మిగనూరు నీలగిరి వార్త(26 సెప్టెంబర్)

ఎమ్మిగనూరు పట్టణం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ మైధిలి గతంలో విధుల్లో నిర్లక్ష్యంతో చిన్నారి మృతికి కారణమైనట్లు ఆరోపణలు రావడం సహచర వైద్యులతో విభేదాలు తలెత్తి ఒకరికొకరు ఫిర్యాదులు చేసుకోవడంతో విచారణ చేపట్టిన జిల్లా వైద్యాధికారి మాధవి సూపరింటెండెంట్ మైథిలిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## వరదబాధితులకు 50 వేల రూపాయలు విరాళం అందించిన ముస్లిం సోదరులు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 26.

విజయవాడ వరద బాధితుల సహాయార్థం నిమిత్తం పెద్ద దోర్నాల తెలుగుదేశం పార్టీ నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్.మాబు, పెద్ద దోర్నాల ముస్లిం సోదరులు 50వేల రూపాయలు, ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు సహాయ నిధి కింద, ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి. ఎరిక్సన్ బాబు కు గురువారము అందజేశారు. ఈ సందర్భంగా విజయవాడ వరద బాధితుల కు తమ వంతు కృషి చేసినందుకు, ఎరిక్షన్ బాబు ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తక్షణమే తహసీల్దార్‌ని విధులులోకి తీసుకోవాలి

ఏలూరు జిల్లా, నిలగిరి వార్త ప్రతి నిది

ఎస్సీ కులానికి చెందినఏలూరు అర్బన్ డిప్యూటీ తాహిశిల్దార్ లామ్ విద్యాసాగర్‌ను విధుల నుండి తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము,విద్యాసాగర్ ను విధుల నుండి తొలగించడం అంటే దళిత ఉద్యోగులను అవమానించడమే గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన కలెక్టర్‌కు వ్యతిరేకంగా ఎన్జీవో ఉద్యోగ సంఘ నాయకుడుగా మాట్లాడినందుకు కక్షగట్టిన కలెక్టర్ గతంలో విద్యాసాగర్ ను విధుల నుండి తొలగిస్తే రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి విద్యాసాగర్‌కి తిరిగి ఉద్యోగం ఇవ్వడం తను ఉద్యోగంలో చేరి తన విధులను తను సక్రమంగా చేసుకొంటూ బాధ్యతాయుతంగా పని చేసుకుంటున్న తరుణంలో డిప్యూటీ తాహశిల్దార్ లామ్ విద్యాసాగర్‌ను విధుల నుండి తొలగించడాన్ని మేము పూర్తిగా ఖండిస్తూ వ్యతిరేకిస్తున్నాము.ఇది పూర్తి గా కుల వివక్షత తప్ప మరొకటి కాదు .కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎస్సీ కులస్థుడైన లామ్ విద్యాసాగర్‌ను తక్షణమే ఉద్యోగ విధుల లోకి తీసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము అంబేద్కర్ ఫూలే వేదిక ఆంధ్రప్రదేశ్

## కొరపోలు గిరిజన గ్రామంలో సీజనల్ డిసి జేస్ అవగాహన



పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 26.

పెద్ద దోర్నాల మండలం కొరపోలు గిరిజన గూడెంలో సీజనల్ డిసి జెస్ గురించి చెంచు గిరిజనులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ ఇజ్రాయెల్ లు మాట్లాడుతూ ఈ సీజన్లో వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నందున, కాచి చల్లార్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు.పరిసరా లు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించామని తెలిపారు. ప్రజలకు హెల్త్ ఎడ్యుకేషన్ గురించి వివరించారు.మలేరియా వ్యాధులు రాకుండా, దోమలు కుట్టకుండా,ముందు జాగ్రత్తగా దోమతెరలను ప్రతి ఒక్కరూ వాడాలన్నారు. ఇంటిముందు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నీటి దమ్ములపైన, తొట్లపైన, త్రాగు నీటి బిందెల పైన మూతలు ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్. గౌస్ మొహిద్దిన్, సూపర్వైజర్. రాఘవేంద్రరావు, ఏఎన్ఎం. లక్ష్మీదేవి, ఆశ వర్కర్.నాగమ్మ,చెంచు గిరిజన ప్రజలు. తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం వైపు నడిపిస్తున్న గొప్ప నాయకుడు పరిపాలన ముఖ్యమంత్రి



ఎమ్మిగనూరు నీలగిరి వార్త 26 (సెప్టెంబర్ )

జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణ 30 వ వార్డు నుండి 34వ వార్డులు వరకు సచివాలయంలో ఒకటి లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, మాజీ కౌన్సిలర్ షబ్బీర్, మాజీ కౌన్సిలర్ మధుబాబు, మాజీ కౌన్సిలర్ వాల్మీకి రామకృష్ణ నాయుడు, మాజీ కౌన్సిలర్ పార్వతి,తెలుగుదేశం పార్టీ నాయకులు నజీర్ పాల్గొన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ కౌన్సిలర్ యం.మధు బాబు మాట్లాడుతూ సంక్షోభంలో ఉన్న రాష్ట్రన్ని సంపద సృష్టించి సంక్షేమం వైపు నడిపిస్తున్న అనుభవం ఉన్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలన గురించి కూటమి ప్రభుత్వం వంద రోజులు చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయింది గత ఐదు సంవత్సరాలలో కనిపించని మార్పు ఈ వంద రోజుల్లో కనిపిస్తుందన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే . జయనాగేశ్వర్ రెడ్డి అభివృద్ధిని సంక్షేమాన్ని రెండిటిని సమతుల్యతతో ముందుకు నడిపిస్తున్నారు. ప్రతి నెల ఒకటో తేదీన తెల్లవారుజామున 5 గంటలకే అవ్వలకు,తాతలకు, వితంతువులకు 4000/-రూ పెన్షన్ అందించడం జరుగుతోంది మరియు వికలాంగులకు ప్రతినెల 6000/-రూ పెన్షన్ అందించడం జరుగుతోంది. సోమప్ప నగర్ లో 25 లక్షలతో సీసీ రోడ్లకు మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, పొదుపు మహిళలు, వార్డు సభ్యులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సి డబ్ల్యూ ఎస్ సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 26.

సి డబ్ల్యూ ఎస్ సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహార మా సోత్సవాలు సెంట్రల్ ఫర్ వరల్డ్ సోలిడారిటీ ( సి డబ్ల్యూ ఎస్ )సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు, పెద్ద దోర్నాల మండలం నల్లగుంట్ల పంచాయితీ, నల్లగుంట్ల బోడు అంగనవాడి సెంటర్ నందు గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం.పద్మావతి సిడిపిఓ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లల కు, గిరిజన మహిళల కు పౌష్టికాహారం లోపము కనిపిస్తుంది అన్నారు. కావున గర్భిణిగా ఉన్నప్పటి నుంచే పోషక విలువలు ఉన్నటువంటి ఆహారం తీసుకోవాలన్నారు. తినే ఆహారంలో ఆకుకూరలు,కూరగాయలు, తీగబారు కూరగాయలు, క్యారెట్, బీట్రూట్,దుంప లలో ముఖ్యముగా అత్యధికమైన పోషకాలు ఉన్నటువంటి మునగా ఆకు, మునగ కాయలు మంచి ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు.తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు ఉన్నటువంటి ఆహారాన్ని తీసుకోవాలని, ప్రతి ఇంటి దగ్గర పెరటి తోటలు పెంచుకోవాలని, పరటితోటల్లో మునగ, బొప్పాయి, పెంచుకోవాలని సూచించారు. చిరుధాన్యాలలో అధిక పోషకాలు ఉంటాయి,కావున మంచి ఆరోగ్యము



లభిస్తుంది. అటువంటి రాగి సంగటి,రాగి జావా, ఆరోగ్యాన్ని



మెరుగుపరుస్తుందని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ముఖ్యముగా మన చెంచు గిరిజనులకు బాల సంజీవిని కిడ్స్ ప్లస్ అందజేస్తుందన్నారు.కావున గర్భిణీ స్త్రీలందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని, కుటుంబములోని అందరికీ పంచకుండా, గర్భిణీ స్త్రీలు మాత్రమే తీసుకోవాలని అన్నారు. వీటి ద్వారా మంచి పౌష్టికాహారము లభిస్తుందని, తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ ఎస్ సంస్థ కమ్యూనిటీ మొబ లైజర్. కే.బాలరాజు,పుష్పలత, అంగనవాడి వర్కర్స్ వై. సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులే బుద్ధి చెబుతారు

**రాష్ట్రంలో గాడి తప్పిన పరిపాలన**

**తెలంగాణలో అరాచక పాలన కొనసాగిస్తున్న**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**వచ్చేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే**

**రైతుబంధు అందని నారేగూడ రైతులను పరామర్శించిన**

**మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

రుణమాఫీ రాలేదని నవాబుపేట్ మండల పరిధిలోని నారేగూడ గ్రామానికి చెందిన రైతులు ప్రగతి భవనకు వెళితే అక్కడ వారికి అవమానం తప్ప ఫలితం లభించలేదని గురువారం మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మరియు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నారెగుడ గ్రామ ప్రజలను పరామర్శించారు. సందర్భంగా రైతులను ఆడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులు వారికి జరిగిన సంఘటనను వివరించారు. మా సొంత డబ్బులతో న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో వెళితే అక్కడున్న పోలీసులు ఆకలితో ఉన్న మమ్మల్ని వ్యాన్ ఎక్కించి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. అడిగేంతవరకు కూడా ఆహారాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. గ్రామంలో నీ కెనరా బ్యాంకులో 500 మంది క్రాప్ లోన్ తీసుకున్న వారు ఉంటే 360 మందికి రుణమాపి అందలేదన్నారు. ప్రభుత్వం రుణమాఫి చేస్తానని చెప్పి ఇపడంచేయకపోవడం ఎంతవరకు సమంజసం ఒకసారి ఆలోచించాలన్నారు. కేటీఆర్ తో ఫోన్లో కూడా రైతులు సంభాషించారు. ప్రభుత్వం రెండు లక్షల లోపు రుణమాఫీ చేస్తానని చెప్పి నేటి వరకు చేయకపోవడంతో మా సొంత డబ్బులతో మేము ప్రగతి భవన్ దగ్గరికి వెళ్ళామన్నారు. అక్కడికి వెళితే మాకు అవమానం తప్ప న్యాయం జరగలేదన్నారు. గ్రామాలలో మిషన్ భగీరథ నీరు కూడా సరిగ్గా రావడంలేదని కరెంటు కోతలు కూడా ఎక్కువయ్యాయని విన్నవించారు. రుణమాఫీ అయ్యేంతవరకు బిఆర్ఎస్ పార్టీ మీకు వెన్నంటే ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందే వరకు ఎల్లప్పుడూ మేము మీకు తోడుగా ఉంటామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ రెండు లక్షల లోపు చేస్తామని హామీ ఇచ్చి కొంతమందికి చేసి మరి కొంతమందిని వదిలేయడం సరి అయింది కాదన్నారు. 7000 రూపాయలు ఉన్న వ్యక్తి కూడా రుణమాఫీ కాకపోవడం ఎంతవరకు సమంజసం వారి విజ్ఞతకేవదిలేస్తున్నామన్నారు. బ్యాంకు అధికారుల దగ్గరికి వెళితే ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు మరియు ఫోన్ నంబర్లు ఇలాంటివి సరిగ్గా లేకపోవడం వల్ల రుణమాఫీ రాలేదని చెప్పాడా సమాధానం సరైనది కాదన్నారు. ఆధార్ కార్డులు రేషన్ కార్డు సరైన నెంబర్ కానప్పుడు ఉపాధి హామీ డబ్బులు ఎలా పడుతున్నాయి రైతుబంధు ఎలా పడుతుంది రైతులకు అందవలసిన డబ్బులు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ చెయ్యకపోవడం అనేది కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత కానీ ఈ బ్యాంకులో ఉన్న సర్వీసులది కాదన్నారు. సొంత నియోజకవర్గానికి కోటి రూపాయలతో మిషన్ భగీరథ పనులు చేశామన్నారు. కానీ ఎక్కడ చూసినా ఎలాంటి అభివృద్ధి లేదు ఆ పైసలు ఏమయ్యాయో ప్రభుత్వానికే తెలియాలి అన్నారు. రైతుబంధు పదివేల నుంచి 15 వేల రూపాయల వరకు ఇస్తామన్న ప్రభుత్వం మరి ఇప్పటివరకు రైతుబంధు వెయ్యకపోవడం దురదృష్టకరమన్నారు. కళ్యాణ లక్ష్మికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తా అన్న ప్రభుత్వం ఈరోజు మాట నిలబెట్టుకున్నదా ఒకసారి ప్రజలందరూ ఆలోచించాలన్నారు. పౌలు రైతులకు రైతుబంధు ఇస్తానన్న ప్రభుత్వం నేడు పౌలు రైతులు భూ యజమానులు కలిసి మాట్లాడుకోవాలంటున్న తీరు రైతుబంధు వేస్తారా వెయ్యరా అనే అనుమానాలకు దారితీస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ మాజీ ఎంపీటీసీలు దయాకర్ రెడ్డి విజయ్ కుమార్ మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ గౌస్, గణపురం శాంతి కుమార్, ఏక్ మామిడి బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు పురుషోత్తం చారి ,పోలీస్ మహేశ్వర్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ సాయుద పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.

కామరెడ్డి మండలం కార్యకర్త మిత్రులకు కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామ రాజక సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ లికామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ అని, తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ ను స్ఫూర్తిగా తీసుకొని నేటి మహిళలు ముందుకు సాగాలని అన్నారు. అలాంటి ఐలమ్మ విగ్రహాన్ని ఇస్రోజీ వాడి గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం ఆనందదాయకం అని, అందుకు ముం



దుకు వచ్చిన రజక సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, బు బు నూ బు త్ బు నాయకులు అనిల్ రెడ్డి, మహిపాల్, ప్రశాంత్, పోచయ్య, తిరుపతి, వెంకట్ రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సమస్తలు )సుదీర్ గార్లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. వీర నారీ చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కల్లెక్టర్ (ఏ సి ఎల్ బి) సుదీర్ , బి సి సంక్షేమ అధికారి ఉపేందర్ , వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, డి పి ఆర్ ఓ చెన్నమ్మ, సివిల్ సప్లయ్ అధికారి మోహన్ బాబు, ఇ ఇ పి ఆర్ ఉమేష్ కుమార్ , కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ 129 జయంతి జయంతి వేడుకలు



**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్:**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల్ ముల్కనూర్ అంబెద్కర్ కూడలి వద్ద గురువారం రోజునచాకలి ఐలమ్మ 129వ జయంతి పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ భీమదేరుపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సాకలి ఐలమ్మ 129 జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని నివాళులర్పించి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీ నియోజకవర్గం ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ తెలంగాణ వీరనారి తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నైజాం ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా పోరాడిన మొట్టమొదటి మహిళా చాకలి ఐలమ్మ ఆమె యొక్క ధైర్యం పోరాటం తిరుగుబాటు ఎందరో మహిళలకు ఆదర్శమని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకట్ స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు రేణిగుంట్ల బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఆదర్ శ్రీనివాస్ కండె రమేష్ మాజీ సర్పంచ్ వంగర దళిత సంఘ నాయకులు కండే సంజీవ్ అధ్యక్షులు నక్క సునీల్ మాదిగ గజ్జల్లా రాజయ్య గుల్లే నా కుమార్ ఎమ్మార్పీఎస్ కాదాస్ ప్రవీణ్ నాయకులు కొమ్ముల రవీందర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు

## వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన డాక్టర్ ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్ నీలగిరి వార్త 26:**
జహీరాబాద్‌లో వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ లోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వానికి, రజాకార్ల అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. నిజాం అకృత్యలకు ఎందరో పోరాడిన అనంతరం 17 సెప్టెంబర్ 1948 న హైదరాబాద్ సంస్థానం కు విముక్తి లభించింది అని అన్నారు. 17 సెప్టెంబర్ విమోచన దినోత్సవం జరుపకుండా సమాఖ్య రాష్ట్రము లోనీ ప్రభుత్వాలు కానీ గత ప్రభుత్వం కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గాని తెలంగాణ స్వాతంత్ర సమరయోధులను విస్మరించారాని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ యంపిపిలు, మాజీ యంపిటీసీలు, మాజీ సర్పంచ్లు, అదేవిధంగా యువజన నాయకులు,యన్ యస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు పై మాటల తుటాలు....



**జహీరాబాద్ నీలగిరి వార్త 26:**
తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పై మాజీ మంత్రి హరీష్ రావు తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని జహీరాబాద్ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ సమన్వయకర్త డాక్టర్ ఉజ్వల్ రెడ్డి మీడియా సమావేశంలో హరీష్ రావు పై మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతుంటే సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయని తప్పుడు ఆరోపణలు గుర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి దామోదర కృషితో జహీరాబాద్ నియోజకవర్గానికి అభివృద్ధి నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు మరమ్మత్తులు, కొత్తగా విద్యుత్ సబ్ స్టేషన్లో మంజూరు చేయడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తే జహీరాబాద్ ప్రాంతంలో హరీష్ రావును పర్యటించకుండా అడ్డుకుంటామని అన్నారు.

## కాంట్రాక్ట్ పనులను సమీక్షించిన లక్ష్మణరావు రాకూర్

**నీలగిరి వార్త నాగిరెడ్డిపేట్:**



కామారెడ్డి జిల్లా లోని ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డి గ్రామం లో ఈరోజు కాంట్రాక్టర్ లక్ష్మణ రావు టాక్ రెండు రోజుల్లో పనులు స్టార్ట్ అవుతున్నాయని మీకు సం బంధించిన పనులను సమీక్షించడం జరిగింది. ఈ సం దర్భంగా లక్ష్మణ రావు ఠాకూర్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ రావు విజన్ ఉన్న నాయకుడు అని నా గిరెడ్డి పేటను సర్వతోముఖ అభి వృద్ధి చేయడానికి సర్వశక్తుల కృషి చేస్తున్నాడని తెలియజేయడం జరిగింది.

## ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు





**ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి (కొలిపాక శ్రీనివాస్)**
హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రం నేషనల్ హైవే రెండు జాతీయ రహదారులు మరియు కూడా పరిధిలో ఎల్కతుర్తి మండల కేంద్రం సెంట్రల్ లైటింగ్ సిస్టం మరియు సుందరీకరణ కొరకు ఎల్కతుర్తి మండల కేంద్రానికి విచ్చేసిన గౌరవనీయులు బహుజన మహనీయులు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు మాన్యశ్రీ పొన్నం ప్రభాకర్ అన్నకి మరి యు అతిథులుగా విచ్చేసినటువంటి హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి హనుమ కొండ ఆర్డీవో వెంకటేష్ కూడా ప్లానింగ్ ఆఫీసర్ అజిత్ రెడ్డి వివిధ ప్రభుత్వ అధికారులు మరియు ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొన్నం అనుపు అన్నగారు ఎల్కతుర్తి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి మాజీ జిల్లా కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమేష్ బాబు గారు ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ ఎల్కతుర్తి మండల యువ జన నాయకులు అంబాల శ్రీకాంత్ మరియు గ్రామ అధ్య క్షులు యువజన నాయకులు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఎల్కతుర్తి మండల కేంద్రం రూపురేఖలు మార్పు ఎవరు ఊహించని రీతిలో సుందరీ కరణ జరగబోతోంది ప్రభుత్వ అధికారులు జిల్లా కలెక్టర్ మరియు కూడా అధికారులు సమన్వయం తో రాష్ట్ర మంత్రి గారి సూచనల మేరకు భవిష్యత్తులో జరగబోయే అభివృద్ధికి ఎల్కతుర్తి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఎల్క తుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గౌరవ నీయులు పొన్నం ప్రభాకర్ అన్నకి ఇనుగాల వెం కటరా మిరెడ్డి గారికి ప్రావీణ జిల్లా కలెక్టర్ గారికికృతజ్ఞతలు తెలి పారు. ఎల్కతుర్తి మండల కేంద్రం సుందరీకరణ కొరకు నిధులు ఒక కోటి 34 లక్షలు కేటాయించినందుకు ఎల్కతుర్తి మండలానికి చెందిన శనిగారపు వెంకటేష్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మరియు శనిగరపు స్వరూప జిల్లా ఎస్సీ సెల్ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గార్లు మీడియా మిత్రుల సమక్షంలో ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు.

## ఎల్కతుర్తి - సిద్దిపేట హైవే కాంట్రాక్ట్ పై చర్యలు తీసుకోండి

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్
### బీమదేవరపల్లి మండలం కొత్తపల్లి వద్ద సిపిఐ రాస్తారోకో



**బీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్:**
హనుమకొండ జిల్లాఎల్కతుర్తి మండలాల సిపిఐ నాయ కులతో కలిసి గురువారం రోజునహైవే రహదారుల నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం బీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామం వద్ద ప్రధాన రహదారిపై సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. దీంతో రహదారిపై ట్రాఫిక్ నిలిచి పోయింది. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మా ట్లాడుతూ ఎల్కతుర్తి - సిద్దిపేట హైవే పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నాసిరకం కంకర, ఇతర సామాగ్రి వినియోగిస్తూ నాణ్యతను పాటించడం లేదని, తద్వారా రోడ్డు నిర్మాణం పూర్తి కాకముందే ద్వంసం అవుతున్నదన్నారు. కాంట్రాక్టు పనులు దక్కించుకుని నెలలు గడుస్తున్నా పనులు సకాలంలో పూర్తి చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యము వహిస్తున్నాడని, తద్వారా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నా రని అన్నారు. రోడ్డు పై కంకర తేలి, దుమ్ము, దూళీతో సమీప గ్రామాల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ఈ హైవే పై ఓవర్ లోడ్ వాహనాలు నియాంత్రిచాలని, రోడ్డు సకాలంలో పూర్తి కాకపోవడంతో నిత్యం జరుగుతున్న ప్రమాదాలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. నాసి రకం పనులు నిర్వహిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సదరు కాంట్రాక్టర్ ను ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్ ,జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఊటుకూరి రాములు,కర్రె లక్ష్మణ్, సీనియర్ నాయకులు సిరబోయిన కరుణాకర్, మోతె లింగారెడ్డి, మునిగాల బిక్షపతి, మంచాల రమాదేవి, కె. వెం కటరమణ, కొట్టెపాక రవి,శంకర్ నాయక్,మంచాల తిరు పతి, మర్రి విజయ్, గడ్డం రాజనర్సు, మార్పు కృష్ణారెడ్డి, నిమ్మల మనోహర్,బత్తిని సదానందం, రావుల తిరుపతి, టేకుమట్ల కుమారస్వామి, శనిగరం రాజ్ కుమార్, పంతనం స్వామి,మార్పు సంజీవరెడ్డి, పిట్టల రమేష్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పి ఆర్ టి యు టి ఎస్ ధ్యేయం



### మెదక్ జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:సెప్టెంబర్ 26:**
మెదక్ జిల్లాలో 2024-26 సంవత్సరంకు గాను అన్ని మం డలాల కమిటీలో భాగంగా గురువారం రోజు మెదక్ జిల్లా కేంద్రంలోని పిఆర్‌టియుటిఎస్ భవన్‌లో మెదక్ పట్టణముకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనీ పి ఆర్‌టియుటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పట్టణ అధ్యక్షులుగా వీరేశం,ప్రధాన కార్యదర్శిగా గంగారాం లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. పట్టణ అసోసియేట్ అధ్యక్షులుగా నర్సింలు, కార్యవర్గ సభ్యులుగా రజిని, పంతులు,కృష్ణలు పట్టణ కమిటీలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ ఎన్నికల ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్.మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ మాట్లాడుతూ,ఉపాధ్యాయు సమస్యలను సాధించడంలో పి ఆర్ టి యు టి ఎస్. ముందుంటుందని,అలాగే రాష్ట్ర ప్రభు త్వం ఈ మధ్యనే విడుదల చేసిన జీవో నంబర్ 25 ను వెం టనే సవరించాలని ఆయన కోరారు.అలాగే ఇటీవల బదిలీల ఉపాధ్యా యులు కూడా వారు కోరుకున్న పాఠశాలకు రిలీవ్ చేయాలని ఆయన కోరారు.జీవో 25ను వెంటనే సవరిం చాలి. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదియే ప్రాథమిక విద్య విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే 1:30 నిష్పత్తి ప్రకా రం ఉపాధ్యాయు లను కేటాయించాలి.అని విద్యావ్యవస్థను కాపాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి, బం గారు భవిష్య త్తుకు ప్రభుత్వం కృషిచేయాలి. ఇటీవల విడు దల చేసిన జాతీయ సాధన సర్వే ఫలితాలు సైతం తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించడం లేదని తేల్చినది. దీనికి ప్రథమ కారణం ఉపాధ్యాయుల కొరతే ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి మాత్రమే 60 మంది విద్యార్థు లకు ఇద్దరు ఉపాధ్యాయులు అయిదు తరగతులకు అన్ని సబ్జెక్టులు బోధించడం ద్వారా అనుకున్న లక్ష్యాలు ఏవిధంగా సాధిస్తాం.ప్రాథమిక స్థాయిలో విద్యార్థి కనీస అభ్యాసన సామర్థ్యాలు సాధించలేక పోతే ఆ విద్యార్థుల భవిష్యత్తు ఆగమవుతుంది.దేశ భవిష్యత్తు నిర్దేశించే పాఠశాల విద్యా వ్యవస్థలో ఎటువంటి లోపాలున్న వాటి ఫలితాలు సమాజాన్ని నిర్వీర్యం చేస్తాయి.కనుక ప్రాథమిక స్థాయి నుంచి విద్యకు తగిన చికిత్స అందిస్తే భారతదేశ భవిష్యత్తు తరగతి గోడల మధ్య నిలబడుతుంది. ప్రభుత్వం విద్యాశాఖ సమాలోచన జరిపి జీవో నెంబర్ 25 ని సవరించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ఆయన ప్రభుత్వా న్ని కోరారు.అలాగే ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధిం చి పెండింగ్లో ఉన్న 5 డి ఏ లను ప్రకటించాలని ఎన్నో సంవత్స రాల నుండి ఎదురుచూస్తున్న కామన్ సర్వీసులను సాధించి ప్రభుత్వ డైట్ కళాశాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ నాయకులు రామకృష్ణ, అజయ్,మెదక్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శిరిగే చంద్రశేఖర్,ఇమ్మడి సంతోష్ కుమార్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్.మల్లారెడ్డి,జిల్లా మండల బాధ్యులు పంతులు,రాజు సురేష్,యాదవ్ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## మద్యానికి బానిసై జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య



**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్:**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన గొల్లెన అశోక్ 32 సంవత్సరాలు వ్యక్తి మద్యానికి బానిసై జీవితంపై విరక్తితో గురువారం రోజునఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. భార్య గొల్లెన అనుష తెలిపిన వివరాల ప్రకారం ముల్కనూర్ గ్రామానికి చెందిన అశోక్ చింతలపల్లి గ్రా మానికి చెందిన అనూష తో 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.ఒక కుమా రుడు కుమార్తె కలదు. కొన్ని సంవత్సరాల నుండి మద్యానికి బానిసై తరచు గొడవ పడుతుండేవాడని ఎన్నిసార్లు చెప్పినప్పటికీ మద్యం మానకపోవడంతో తాను తన అమ్మగారింటికి వెళ్లిపోవడం జరిగిందన్నారు. అయినప్పటికీ అశోక్ మారకుండా నిత్యం మద్యం సేవిస్తూ ఉండేవాడని ఈ క్రమంలో గురువారం ఉదయం జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె తెలిపారు. తన భర్త మృతి పై ఎటువంటి అనుమానాలు లేవని శవ పంచానామా కోసం ఫిర్యాదు చేయగా ముల్కనూర్ ఎస్సై సాయిబాబు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆచార్య పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం



**జహీరాబాద్ నీలగిరి వార్త 26:**
జహీరాబాద్ పట్టణంలోని ఆచార్య పాఠశాలలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 100 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలను నిర్వహించి ఆరోగ్య పరంగా దంతాల పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలను డాక్టర్ ప్రభు విద్యార్థులకు తెలియ జేశారు. ఆరోగ్యపరంగా అన్ని జాగ్రత్తలు పాటించి రోజువారీగా చేతులను శుభ్రం చేసుకోవాలని, ఆడుకున్న తదుపరి సబ్బుతో చేతులను కడుక్కోవాలని ఆచార్య డైరెక్టర్ వెంకట్రామి రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధికా రులు డాక్టర్ సోహెల్, మహేష్, శ్రీకాంత్ షట్కర్ హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు ఆచార్య పాఠశాల డైరెక్టర్ ఎం వెంకట్రాం రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ మోజస్, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిగ్ టీవీ ఉచ్చిత మెగా మెడికల్ క్యాంపు




**జహీరాబాద్ నీలగిరి వార్త 26:**
జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని శాంతి నగర్ లోగల కె జి ఎన్ ఫంక్షన్ హాల్లో నేడు (శుక్రవారం) రోజున బిగ్ టీవీ ఆధ్వర్యంలో బాలాజీ ఆసుపత్రి సహకారంతో జహీరాబాద్ ప్రాంత ప్రజల కోసం ఉదయం 10 గంటల నుండి 3 గంటల వరకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. ఈ మెగా క్యాంపు లో అన్ని రకాల పరీక్షలు, మందులు ఉచ్చితంగా ఇవ్వబడును. ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని బిగ్ టీవీ కోరుతుంది.

## మెదక్ మున్సిపాలిటీలోని 5 వ వార్డులో స్వచ్ఛత హి సేవ 2024 పరిశుభ్రత

### 5వ కౌన్సిలర్ మెదక్ పట్టణ అధ్యక్షులు మామిళ్ళ ఆంజనేయులు



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:సెప్టెంబర్ 26:**
స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా 5వ వార్డులో స్థానిక కౌన్సిలర్ మామిళ్ల ఆంజనే యులు నాయకత్వంలో మున్సిపల్ అధికారులు మరియు మున్సిపల్ కార్మికులతో ఇంద్రపురి కాలనీలోని ముఖ్యమైన రోడ్లలో పిచ్చి మొక్కలను రోడ్డు పక్కనే ఉండే చెత్తాచెదారని తొలగించి వార్డులో అదేవిధంగా తడి చెత్త పొడి చెత్త పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఒకే రోజు ఒక వార్డులో చేయడం వల్ల వార్డును పూర్తిస్థాయిలో పిచ్చి మొక్కలు లేకుండా,మురికి లేకుండా,మురికి కాలువలను శుభ్రం చేయడానికి ఒక వార్డుకు మూడు రోజులు కార్మికులతో ఇచ్చే విధానాన్ని చేపట్టాలని మున్సిపల్ అధికారులకు విన్నవించుకో వడం జరిగింది.ఒకరోజు చేయడం పరిశు భ్రత పనులను చేయడం వల్ల వార్డులో కొంత భాగం మాత్రమే చేయగలుగు తున్నామని ఆయన అన్నారు.ప్రజలు కూడా చెత్తను బయట వేయకుండా మున్సిపల్ ట్రాక్టర్ కి ఇవ్వాలని అవగాహన సదస్సులో వార్డ్ మహిళా సోదరీమణులను కోరడం జరిగింది.వార్డు ఇన్చార్జి నాగరాజు శ్యామ్ మేనేజర్ భవాని వెంకటేశం మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# నేడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 26):**
ఆచార్య కొండా లక్ష్మణ్ భాపూజీ జయంతి వేడుకలను హయత్ నగర్ పద్మశాలి సంఘం అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహిస్తామని, హయత్ నగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు ,కార్యవర్గ సభ్యులు పన్నం నరేందర్ నేత ఒక ప్రకటనలో తెలిపారు. 27 న ఉదయం 9 గంటలకు కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహా ప్రాంగణం తొర్రూర్ చౌరస్తా సాయి బాబా దేవాలయం ఎదురుగా విజయవాడ జాతీయ రహదారి హయత్ నగర్ లో జయంతి ఉత్సవాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే,స్థానిక కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు, పాల్గొంటారని, తెలిపారు. ఈ సందర్భంగా హయత్ నగర్, మన్సురాబాద్ డివిజన్ లకు సంబంధించిన పద్మశాలి కుల బాంధవులందరికీ ఇదే మా ఆహ్వానంగా భావించి తమరు అందరూ సకాలంలో అధిక సంఖ్య లో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

# ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు





**ఎల్బీనగర్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 26):**
తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని గురువారం ఉదయం ఎల్ బి నగర్ నియోజకవర్గం చింతలకుంట చెక్ పోస్ట్ వద్ద చాకలి ఐలమ్మ ఐక్య వేదిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్ బి నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, ముఖ్యఅతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంలో చాకలి ఐలమ్మ ఐక్య వేదిక అధ్యక్షుడు బాతురాజు నరసింహ, చంద్రయ్య, దుర్గయ్య గౌడ్, బొంగు వెంకటేష్ గౌడ్, అంజయ్య , వెంకటేష్, శ్రీనివాస చారీ,ఈశ్వర్,రవీంద్ర చారి తదితరులున్నారు.

# ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు



**ఇబ్రహీంపట్నం నీలగిరి వార్త (సెప్టెంబరు 26):**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధి యాచారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి,ఘనంగా నివాళులు అర్పించిన యువ నాయకుడు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి.

# మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్‌లను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన గడ్డి అన్నారం వ్యవసాయ (పండ్ల )మార్కెట్ చైర్మన్,వైస్ చైర్మన్‌లు



**హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 26):**
తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద మార్కెట్ గడ్డి అన్నారం వ్యవసాయ (పండ్లు)మార్కెట్ చైర్ పర్సన్‌గా నియమించ డానికి కృషి చేసిన రాష్ట్ర రోడ్డు భవనాల మరియు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమట్ రెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణ మరియు బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గార్లను గురువారం ఉదయం బంజారాహిల్స్‌లోని మం త్రుల నివాస సముదాయాలలో కలిసి ధన్యవాదములు తెలి పిన గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ,వైస్ చైర్మన్ సిహెచ్ బాస్కర్ చారి, అదే విదంగా మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి అంజయ్య.. మేకం లక్ష్మి..మచ్చేందర్ రెడ్డి..రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్ నరసింహ..బండి మధుసూదన్ రావు, నవరాజ్, గోవర్ధన్ రెడ్డి..వెంకట్ గుప్తా ఇబ్రహీం గార్లను కూడ అభినందించడం జరిగింది..ఈ సందర్భంగా మార్కెట్ పాలకవర్గాన్ని కూడా అభినందించారు.



# సురేష్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ అధ్యక్షుడు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో**

మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సురేష్ నాయక్ కుటుంబన్ని పరామర్శించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ సురేష్ నాయక్ నిబద్ధత కలిగిన కాంగ్రెస్ నాయకుడని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.ఎవరు ఎన్ని ప్రలోబాలు పెట్టిన చివరి శ్వాస వరకు కాంగ్రెస్ కోసం కృషి చేసిన వ్యక్తి సురేష్ నాయక్ అని, అటువంటి వ్యక్తి ను కోల్పోవడం బాధాకరమని అన్నారు.సురేష్ నాయక్ చని పోయిన బాధతో వారి తల్లి కూడా పది రోజుల క్రితం మరణించడం తనను తీవ్ర దిగ్భ్రాంతి కు గురిచేసిందని అయన అన్నారు.వారి కుటుంబనికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అయన తెలిపారు..ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, జెరిపేటి జైపాల్, ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, మహిపాల్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ఆత్మగౌరవ ప్రతీక ఐలమ్మ

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**
**రజక సంఘాల ఆధ్వర్యంలో అన్ని వర్గాల నాయకుల నివాళి**

**షాద్ నగర్ నీలగిరి వార్త**
ఆధిపత్య వర్గాల పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి దొరలను గడీల నుంచి ఉరికించి తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని కాపాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అనీ షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద స్థానిక రజక సంఘాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయా వర్గాల నాయకులు ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ చాకలి ఐలమ్మ అంటూ ఎమ్మెల్యే శంకర్ తదితరులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో పాల్గొన్న వారిలో అగ్రగణ్యురాలు చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని చాకలి ఐలమ్మ కు తగిన గుర్తింపు లభించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. కోఠి మహిళా కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టడమే కాకుండా ఐలమ్మ మనవరాలు శ్వేతకు కూడా ప్రభుత్వ గుర్తింపు పదవిలో నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. చాకలి ఐలమ్మ ఆశయాల సాధన కోసం అన్ని వర్గాలు కృషి చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యత వర్ధిల్లాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం తాలూకా అధ్యక్షుడు పెంటయ్య, షాద్ నగర్ టౌన్ ఆధ్యక్షుడు నందిగామ రాంచందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, బాబర్ అలీ ఖాన్, చెంది తిరుపతి రెడ్డి, గంద్రాతి బాలరాజు గౌడ్, కొంకల్ల చెన్నయ్య, దంగు శ్రీనివాస్ యాదవ్, అగ్గనూర్ బస్వం అప్ప, చలివెంద్రం పల్లి రాజు, మైనార్టీ నేత ఇబ్రహీం, ఖదీర్, జాంగారి రవి, ముభారక్ ఖాన్, డాకం మనీష్ కుమార్, చించెడ్ అనంతం, లింగారెడ్డి గూడ అశోక్, దేవగిరి కృష్ణ, నందిగామ శంకర్, దేవగిరి రామకృష్ణ, జాంగారి జంగయ్య, మన్నేరవి, రజక సంఘం నేతలు అంతయ్య, రాజు, అనిల్, మల్లేష్, నర్సింహ, శ్రీశైలం, గణేష్, జుట్టు అనిల్, కిరణ్, జంగయ్య, లింగారెడ్డి గూడెం అశోక్ రజక సంఘం జర్నలిస్టులు శ్రీశైలం, రమేష్, సిఈఓ శ్రీనివాస్, ఆంజనేయులు, సత్య నారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మియాపూర్ డివిజన్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం



**పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
ప్రతి బూత్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం తో పాటుగా వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా కృషి చేయాలి. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మియాపూర్ డివిజన్ ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ మరియు మియాపూర్ గ్రామంలో ఓబీసీ మోర్చా అధ్యక్షులు నాగుల గౌడ్ ,డివిజన్ అధ్యక్షులు మాణిక్ రావు తో కలిసి సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొని భారతీయ జనతా పార్టీని పటిష్టం చేసే దిశగా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూచిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం చాల ఆనందంగా ఉందన్నారు, ప్రతి బూత్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమంతో పాటుగా వారి సమస్యలను తెలుసుకుని నాయకులకు తెలియజేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు, మీకు ఎల్లప్పుడూ నేను అంద రికీ అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు,ప్రతి ఇంటికి వెళ్లి సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆకుల లక్ష్మణ్, సురేష్, గణేష్, శ్రీనివాస్ ,రాము, విజయేందర్, దేవిడ్, సీతారాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
శేర్లింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ (సెప్టెంబరు 26, 1895 – సెప్టెంబర్ 10, 1985) చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని అన్నారు. 2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది. తెలంగాణ వీరవనిత చిట్యాల ఐలమ్మ పోరాటం గురించి మాట్లాడుతూ “దొరోడు ఏం చేస్తాడ్రా’ అని మొక్కవోని ధైర్యంతో రోకలి బండ చేతబూని గూండాలను తరమి కొట్టింది అని అన్నారు. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. అయిలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు. అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు. అయిలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు అని అన్నారు. 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ హరికృష్ణ చారి గోపి నగర్, బేరి చంద్రశేఖర్ యాదవ్, సత్యమ్మ, నీలమ్మ, కుమ్మరి కుంట్ల సౌజన్య, కంపాటి మల్లమ్మ, కుమ్మరి కుంట్ల కోటమ్మ, సాకలి నాగరాజు రజక రసాల బాలు, ఏం మహేందర్, శ్రీనాథ్, సతీష్, శేఖర్, కృష్ణ, అశోక్, రాజేష్, గురుమూర్తి సాగర్ మేస్త్రి, మరియు బీసీ నాయకులు మై బీసీ మహిళా సంఘాల నాయకులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించే నివారణ తెలియజేశారు.

# ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ.**
**ఆధ్వర్యంలో స్థానిక మల్కాజిగిరి ఆర్‌డిఓ చైర్మన్‌గా ఏర్పాటయిన సమావేశంలో**



**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**
ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు నిష్పక్షపాత వైఖరితో వ్యవహ రించాలని ,అట్రాసిటీ కేసుల్లో దళితులకు న్యాయం జరగాలంటే పోలీసులు ఏటువంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా పనిచేయాలని, అలాగే షెడ్యూల్డ్ కులాల వారికి కుక ధృవీకరణ పత్రాలు మం జూరు చేయడం తహసీల్దార్ పారదర్శకత పాటించాలని అన్నారు.

# వెంకన్న స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**
మల్కాజ్ గిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామి వారికి భక్తులు హుండీలోసమర్పించిన కానుకలను గురువారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి కర్క మోహన్ రెడ్డి సమక్షం లో లెక్కించగా 2,87,386(రెండు లక్షల ఎనబైఏడువేల మూడు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే) 58రోజుల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు.హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వ హణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి , ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు తులసి వెంకటరమణా చార్యులు, కొండ పాక వేణుగోపాలా చార్యులు ,క్లర్క్ సంద్రా సుధా కర్, ఆలయ మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్ రామదాసు సంతోష్ ముదిరాజ్, మాజీ ధర్మ కర్తలు , రత్నాకర్ ,గణేష్(కన్న) రవీం దర్, భక్తులు, రత్నమాల, రత్న మాణిక్యం, సూర్యకుమారి, సుధారాణి, జయశ్రీ, రేణుకా, సుబ్బారావు, బుచ్చిబాబు, , పద్మజ, కె వి ఎస్ ప్రసాద్ , గిరిధర్ రావ్ ,కె పద్మ , కె నాగేశ్వర రావ్ , సత్యవాణి, మీనాక్షి, ప్రభ, రేణుకా, వసంత, ఏ పద్మ, వరలక్ష్మి, స్వరూప, ధనలక్ష్మి మంజుల, తనూజ , కృష్ణ రెడ్డి, అనుసుర్య, గాంధీ, ప్రతిభ, తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఫలించిన తాండ్ర వీరేందర్ రెడ్డి పోరాటం

**స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించాలి**
**ఈ నెల 10న హైకోర్టు తుది తీర్పు వెల్లడి**

**షాద్ నగర్ నీలగిరి వార్త**
కేశంపేట పచ్చని పంట పొలాలలో స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను నెలకొల్పడంతో పంటలు పండక రైతులు రోడ్డున పరిశ్రమలను మూసివేయాలని పోరాటాలు చేసిన నాడు ఫలితం దక్కలేదు. 2005 సంవత్సరంలో మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి తో కలిసి రైతులు నియోజకవర్గంలోని స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను మూసివేయాలని హైకోర్టులో ఫీల్ దాఖలు చేశారు. నాటి నుంచి సాగిన పోరాటంలో రైతులకు అనుకూలంగా ఈనెల 10వ తేదీన తీర్పు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చీఫ్ జస్టిస్ హలోక్ అరధే, శ్రీనివాసరావు కూడిన హైకోర్టు ప్రత్యేక బెంచ్ ఈనెల 10వ తేదీన తీర్పు వెల్లడించింది. జనావాసాలకు కిలోమీటర్ దూరం పరిధిలో ఉన్న పరిశ్రమలను సంవత్సరం లోపల ఇతర ప్రాంతాలకు తరలించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అధికారులకు ధర్మాసనం సూచించింది.పంట పొలాలలో పరిశ్రమలను నెలకొల్పడంతో కాలుష్యం నియంత్రణ కొనసాగిస్తున్నారా లేదా అనే విషయాన్ని రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ రెండు నెలల లోపల నివేదిక సమర్పించాలని తీర్పులో వెల్లడిం చారు. పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరి హారం చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని వెల్ల డించారు. సంవత్సరాల తరబడి రైతులు పరిశ్రమలను మూసి వేయాలని ధర్నాలు నిర్వహించిన ఎవరు పట్టించుకోలేదు. సీనియర్ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి రైతుల తరఫున పోరాడి నేడు అనుకూలంగా తీర్పు రావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పలపల్లి గ్రామ శివారులో ఉన్న ఐరన్ పరిశ్రమ వల్ల చుట్టుపక్కల గ్రామాల రైతులు నష్టపోయారు. ఈ తీర్పు వల్ల ఇలాంటి పరిశ్రమాలు ఈ ప్రాంతం నుండి తరలిపో యేందుకు అవకాశం ఉన్నట్లు రైతులు ఆనందవ్యక్తం చేస్తున్నారు.



## తెలంగాణ గురుకుల గిరిజన సంక్షేమ డిగ్రీ మహిళా కళాశాలలో నేడు స్పాట్ అడ్మిషన్స్




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండలోని స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ మహిళా కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాల కోసం పూర్తిచేసిన విద్యార్థినులు బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళా విద్యా ర్థినులకు అవకాశం కల్పించడం జరిగింది. ఈనెల రేపటి వరకు అంటే తేదీ:27/09/2024 నాడు స్పాట్ అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఆసక్తిగల బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థినిలు స్పాట్ కౌన్సిలింగ్ కి హాజరు కాగలరని కళాశాల ప్రిన్సిపల్ ఎన్.శ్వేత గారు తెలియజేశారు. స్పాట్ కౌన్సిలింగ్ కి హాజరయ్యే విద్యార్థినులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ ( బోనోఫైడ్, 10 ఫోటోలు, ఆధార్ కార్డ్ ) రెండు జిరాక్స్ కాపీలు తీసుకొని రాగలరు. అదనపు వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:9908330585,6300144583.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐలమ్మ 129వ జయంతి



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీర వనిత చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి అధ్యక్షుడు ఎన్విటి సభ్యులతో కలిసి పూలమాలలు వేసి జోహార్లు అర్పించినారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన వీరనారిని, దొరల రజాకార్ల అరాచకాలను సవాల్ చేసి మహిళా శక్తిని ప్రపంచానికి చాటిన వీరనారాయణ, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాతని, సామాజిక ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని అలాంటి మహనీయులని దేశం కోసం దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వారిని మరవరాదని వారి ఆశయ సాధనకై యువత ముందుండాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ళ శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, కలీం, తాళ్ల సురేష్, సత్యం, బుడిగా వెంకటేష్, వల్లమళ్ల ఆంజనేయులు, వంగూరు వెంకటేశ్వర్లు, సతీష్ గౌడ్, రమావత్ లక్ష్మణ్, షాబాన్, పీఈటిజనార్దన్ రెడ్డి, డాన్స్ మాస్టర్ జగన్, రాజకుమార్, ప్రవీణ్, చక్రపాణి, శ్రీకాంత్, విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారాముల మాస కళ్యాణం

### శ్రీ వేదాంత భజన మందిరంలో ఘనంగా కళ్యాణ మహోత్సవం

### భక్తులకు అన్నదానం చేసిన కమిటీ సభ్యులు



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేదాంత భజన మందిరం నందు పునర్వసు నక్షత్ర సందర్భంగా శ్రీ సీతారామ చంద్ర స్వామి వారికి గురువారం నాడు ఉదయం 9 గంటలకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పునర్వసు మాస కల్యాణ మహోత్స వమును కన్నుల పండుగగా నిర్వహించారు. దేవాలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు ఆధ్వర్యంలో ధరూరి రాఘవచార్యుల చేతుల మీదుగా శాస్త్రోతముగా కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవములో పెద్ద ఎత్తున దంపతులు, భక్తులు పాల్గొని వేడుకలను తిల కించారు. అమ్మ వారికి స్వామి వార్లకు తలంబ్రాలు పోశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసా దాలు , తదియ ఆరాధన (అన్నదానం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, కార్యదర్శి నకిరకంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, సోమ సుమన్, సోమధనుంజయ్, మురళీ కృష్ణ, శీల శంకర్, చిత్తలూరి శ్రీధర్, విజయ్, గజ్జి రాజేష్, శేఖర్, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బతుకమ్మ దసరా పండగ సంబరాలకోసం తగు ఏర్పాట్లు చేయాలి



నీలగిరి వార్త,

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో గల ఐదవ వార్డు గండిమాసానిపేట్ లో బతుకమ్మ దసరా పండగ వస్తున్న సందర్భంగా మా చెరువు దగ్గర కి వెల్లె దారి పూర్తిగా బురద నీటీ గుంతలు ఉన్నాయి మరియు మా యొక్క చెరువుకు మెట్లు కూడా లేవు చెరువుకు వెళ్ళే దారిని సీసీ రోడ్డు మరియు మెట్లు చెరువు దగ్గర వరకు వెళ్ళే దారి లో లైట్లు ఎర్పాటు చేయగలని కోరుతున్నాము మరియు మా వార్డు పరిధిలో స్కూల్ వద్ద ఉన్న పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ మెట్ల దగ్గర గడ్డి పిచ్చి మొక్కలను తొలగిచాలని కోరడం జరిగింది దానికి కమిషనర్ స్పందించి త్వరలోనే పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే



దేవరకొండ నీలగిరి వార్త

వెనుకబడిన ప్రాంతంలో ఉన్నత ప్రమాణాలతో ఉన్నత విద్య కళాశాలలో నెలకొల్పి ఎందరికో పేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్న మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యను అందిపుచ్చుకునే ప్రతి విద్యార్థికి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు దేవరకొండ మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం గ్రాడ్యుయేషన్ డే ని నిర్వహించి గోల్డ్ మెడల్ కమిటీ ఆధ్వర్యంలో మంది 2002 2003 2004 సంవత్సరానికి గాను 56 మంది విద్యార్థిని విద్యార్థులకు గోల్డ్ మెడల్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గోల్డ్ మెడల్స్ అందించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్న గోల్డ్ మెడల్ కమిటీ చైర్మన్ ప్రిన్సిపాల్ రవి నాయక్ సెక్రెటరీ సముద్రాల ధనంజయను అభినందిస్తున్నట్లు తెలిపారు. పూర్వ విద్యార్థుల సంఘం కళాశాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని అధ్యక్షులు గాజుల రాజేష్ సెక్రెటరీ కే మల్లికార్జున్ కోశాధికారి పగిడిమర్రి రఘురాములను సైతం అభినందిస్తున్నట్లు తెలిపారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సంవత్సరం విద్యా అకాడమీకి పీజీ కళాశాలను తీసుకురావడానికి కృషి చేస్తానని కళాశాల చుట్టూ ఆవరణం లో కాంపౌండ్ వాళ్ళు నిర్మిస్తానని తన వంతుగా కళాశాలకు కృషి చేస్తానని కళాశాల ఆభరణం స్థలం కేటాయిస్తే ఇండోర్ స్టేడియం నిర్మించడానికి కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా అధ్యాపక బృందం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ పి జె సామ్సన్, డాక్టర్ వేణుధర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, సిరందాసు కృష్ణయ్య, మారపాకుల సురేష్ గౌడ్, సిరాజ్ ఖాన్ ,నిర్మల్ రెడ్డి ,రామ్ సింగ్ ,హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి సరఫరా సహాయకుల శిక్షణ ఇచ్చిన ఎమ్మెల్యే





దేవరకొండ నీలగిరి వార్త

గ్రామ గ్రామాన మిషన్ భగీరథ రక్షిత మంచినీటి సరఫరాల పనితీరులో సత్యం వహించరాదని సిబ్బంది ఎప్పటికప్పుడు నీటి ట్యాంకులను శుభ్రపరుస్తూ మంచినీటిని అందించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ భగీరథ ఆర్ డబ్ల్యు ఎస్ డిపార్ట్మెంట్ అధికారులు ఏర్పాటు చేసిన మంచి నీటి సరఫరా సహాయకుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని ఆర్ డబ్ల్యు ఎస్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాని యాదవ్,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్,కిన్నెర హరికృష్ణ, ఎస్ ఈ వేంకటేశ్వర్లు, డి . ఈ నాగేష్ ఏ ఈ లు యువరాజు ,ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## రజకసంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

నీలగిరి వార్త, కొండ మల్లేపల్లి:

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని పీఏ పల్లి మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నరసింహ అన్నారు. చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా రజకసంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కొండమల్లెపల్లి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించి, అరటి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడినయోధురాలు చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. తొలి తెలంగాణ ఉద్యమంలో చాకలి ఐలమ్మది కీలకపాత్ర అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐలమ్మ పోరాట స్ఫూర్తిని గుర్తించి కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి ఐలమ్మ పేరు నామకరణం చేయడం, ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలుగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. తెలంగాణ సాయుధ



పోరాటానికి ఐలమ్మ స్ఫూర్తిదాయకమని, నేటి సమాజంలో ప్రతి మహిళ చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకోవాలని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సహకార సంఘం అధ్యక్షుడు భూతరాజు సైదులు, గౌరవాధ్యక్షుడు భూతరాజు సత్తయ్య స్వామి, రజక సంఘం నాయకులు భూతరాజుదాసు, సైదులు, లింగం, శ్రీను, ఆంజనేయులు, వెంకటయ్య, నాగరాజు, యాదయ్య, శివయ్య, నాగరాజు, చంద్రమ్మ, వట్టికోటి సాయమ్మ, కమ్మంపాటి రమణమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో ఐలమ్మ జయంతి

### వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నేడు దేవరకొండ పట్టణ పరిధిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వద్ద వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి సేవలను కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే ని రజక సంఘం వారు శాలువాతో సత్కరించారు. గడీలపై గళమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన చాకలి ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలుస్తారని స్మరించుకున్నారు మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలుస్తున్న వీరనారి చాకలి ఐలమ్మ పేరును కోఠీలోని మహిళా విశ్వవిద్యాలయానికి పెట్టిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ఆ యోధురాలి వారసులకు సముచిత గుర్తింపును కల్పించామని దేవరకొండ బాలు నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్



ఖాన్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనూస్,వైస్ చైర్మన్ రాహత్ అలీ,మాజి ఎంపీపీ జాని యాదవ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,సీనియర్ రుక్మా రెడ్డి, నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్,సిరాందాస్ కృష్ణయ్య, కౌన్సిలర్లు ఉన్నబోయిన సైదులు,శ్రీను, రైస్, కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుదర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, అశోక్ గౌడ్,ముక్కురోజు రాజు, సాయి రాథోడ్,దుబ్బ చరణ్,మాజి సర్పంచ్ తుల్చ నాయక్,మాజి ఉప సర్పంచ్ మహేందర్,భరత్, వైయస్ కరుణాకర్ , రజక సంఘం వారు తదితరులు పాల్గొన్నారు.



## కరెంటు సమస్యను తీర్చాలి.



మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:సెప్టెంబర్ 26

మునగాల:మండలపరిధిలోని కొక్కిరేణి గ్రామంలో,ఎల్ 30- 31 జయభారతి లిఫ్ట్ ఇరిగేషన్ కొక్కిరేణి. లిఫ్ట్ లో కరెంటు సమస్య తీవ్రంగా ఉన్నందున ఈరోజు హుజూర్నగర్ డి.ఈ.ఈ. వెంకట కృష్ణ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఎల్ 30-31 లిఫ్ట్ ఇరిగేషన్‌లో ప్రభుత్వ ట్రాన్స్ఫార్మర్‌లో సిటి, పిటి కాయలు, కేబులు వైర్ దెబ్బతినడం వల్ల కరెంటు సప్లై సరిగ్గా రాక మోటార్లకు సరిపడా కరెంటు అందక నడవడంలేదు.వేసిన పంటలు ఎండిపోయేపరిస్థితి ఉన్నదికావున తక్షణమే సిటీ,పిటి,కాయలు ఏ.బి. స్విచ్ కేబుల్ వేసి పంటలను రక్షించాలని. డి.ఈ.ఈ. వెంకటకృష్ణని కలవడం జరిగింది.డి ఈ ట్రాన్స్కో వెంటనే స్పందించి మరమ్మతులు చేపడతామని కరెంటు అధికారులతో మాట్లాడి హామీ ఇవ్వడంజరిగింది,ఈ కార్యక్రమంలో, లిఫ్ట్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు,రైతు సంఘంరాష్ట్రనాయకులు పల్లె వెంకటరెడ్డి, మాజీసర్పంచ్ రావులపెంట వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, రైతులు నందిగామ సైదులు, వట్టేపు సైదులు,పొసబోయిన హుస్సేన్, తదితర రైతులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా కలెక్టర్, ఎంపీడీవో ,పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేసినకారణంగా"

### వారికి సంఘీ భావం తెలిపిన మునగాల ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది



మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:సెప్టెంబర్ 26

మునగాల: మండలకేంద్రంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నల్గొండ జిల్లా కలెక్టర్, ఎంపీడీవో,ను మరియు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేసిన కారణంగా వారికి సంఘీభావంగా మరియు మండలం ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మాట్లాడుతూ,ఉద్యోగులపై పని ఒత్తిడికి నిరసనగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో,ఎం పి ఓ దారా శ్రీనివాస్, వివిధ గ్రామాల పంచాయతీకార్యదర్శులు జొన్నలగడ్డ సుధాకర్,దొంగరి సైదులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది మొలుగూరి రమేష్, తదితరులు వారికి మద్దతుగా సంఘీభావం తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 26

మునగాల:మండలకేంద్రంలోని స్థానికతహసిల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగాతహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ, గడీలపై గళమెత్తి భూపోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగానిలిచారని తెలంగాణ రాష్ట్ర చాకలి ఐలమ్మ అన్నారు.గురువారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొనిమాట్లాడారు. మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలుస్తున్న వీరనారి ఐలమ్మ చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఈ సందర్భంగా వారుఅన్నారు,ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాపరాజు రామారావు, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:సెప్టెంబర్ 26

మునగాల:చాకలి ఐలమ్మ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి రవి అన్నారు, గురువారం మండల కేంద్రంలోని ఫ్లై ఓవర్ అండర్ పాస్ బ్రిడ్జి కింద తెలంగాణ రజక సేవ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సిహెచ్ సీతారాం అధ్యక్షతన నిర్వహించిన జయంతి సభలో పలువురు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కాసర్ల బోస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉదుంకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, సిపిఎంగ్రామ శాఖ కార్యదర్శి గడ్డం వినోద్, యువజన కాంగ్రెస్ నాయకులు కాసర్ల వెంకట్, రజకసంఘం గ్రామ అధ్యక్షుడు తంగేళ్ల నాగేశ్వరరావు, కార్యదర్శి పాపారావు,రజక సంఘంనాయకులు భూతరాజు వెంకన్న తంగేళ్ల వెంకన్న, సందీప్, నాగరాజు, నవీన్, వీరబాబు, శ్రీనివాస్, వీరబాబు, వెంకన్న ,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమానత్వం సాధ్యం

### ఐలమ్మ పోరాటం మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం

### ఐలమ్మ జయంతి సభలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 26:**
విద్యతో మాత్రమే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా, వైరా రోడ్డులో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి శ్రీజతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,మహనీయుల జయంతి వేడుకల సందర్భంగా వారి జీవితం నుంచి మనం ఏం నేర్చుకోవాలనే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. సమాజంలో మార్పు కావాలని, నవ సమాజ నిర్మాణం కావాలని ప్రతి ఒక్కరు ఆశిస్తారని, కాని ఆ దిశగా పని చేసిన గొప్ప వ్యక్తుల్లో చాకలి ఐలమ్మ ఒకరని కలెక్టర్ అన్నారు. సమాజంలో ఎక్కడైనా దౌర్జన్యాలు, దుర్మార్గాలు జరుగుతుంటే దానిని మనమే ఆపాలని, సామాన్యులు కూడా అసామాన్యమైన పనులు చేయగలరని ఐలమ్మ నిరూపించారన్నారు. చైతన్యంతో ఎవరైనా నవ సమాజం నిర్మాణం కోసం కృషి చేయవచ్చని తెలిపారు. ప్రపంచంలోనే భారత దేశం అతి గొప్ప దేశమని, ఇక్కడ ప్రతి ఒక్కరూ సమానమని మనం ముందుగా భావించాలని, కుల, మత, ప్రాంత, వర్ణ మొదలగు భేదాలను తొలగించాలని, దీని కోసం చదువును ఆయుధం చేసుకోవాలని, విద్యతో మాత్రమే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందన్నారు. విద్య మహిళలకు చాలా కీలకమని, పాఠశాలల సందర్శనలో బాలికలు అధికంగా కనపడ్తుండటం చాలా సంతోషంగా ఉందని, నవ సమాజ నిర్మాణం కోసం ఆ బాలికలే బాటలు వేస్తారని కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, చిట్యాల ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత అని అన్నారు. నేటి సమాజంలో కత్తి కంటే కలం (పెన్ను) గొప్పదని, ప్రతి ఒక్కరికి చదువు యొక్క ప్రాముఖ్యత తెలిసిందని అన్నారు. మన భవిష్యత్తు తరాలు మరింత సురక్షితంగా, మంచి వాతావరణంలో జీవనం గడపాలని, మనం పడిన ఇబ్బందులు వారు పడవద్దని ఆశిస్తూ మనమంతా పనిచేయాలని అన్నారు. ప్రజలకు ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు అధికార జిల్లా యంత్రాంగం 24 గంటలపాటు అందుబాటులో ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి. జ్యోతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, ఎస్సీ సాధన కమిటీ అధ్యక్షురాలు కే. శ్రీలక్ష్మి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు



దుంపటి నగేష్, బీసీ సంఘం అడ్వకేట్ మేకల సుగుణారావు, కల్లుగీత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి అంజయ్య, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి, చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య, ప్రొఫెసర్ డా. బి.వి. రాఘవులు, రజక సంఘం జక్కుల వెంకట రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేంకటేశ్వర్లు, తుపాకుల వెంకన్న, యడవల్లి భాస్కర్, బిసి సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

### రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు

### పాలేరు ఎడమ కాల్వ కట్టను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం

### శాశ్వత పరిష్కారం కోసం కట్ట వెడల్పు పెంచుతాం

### పాలేరు కాల్వను పరిశీలించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 26:**
పాలేరు ఎడమ కాల్వ ఆయకట్టుకు సంబంధించి జిల్లాలో చివరి భూముల వరకు సాగునీరు అందిస్తామని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. కూసుమంచి మండలం హట్యాతండాలోని పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదల ప్రక్రియను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం పరిశీలించారు. పాలేరు ఎడమ కాల్వ కట్ట వైపు ఊట నీటిని 100 హెచ్.పీ. సామర్థ్యం గల 11 మోటార్ల ద్వారా సుమారు 200 క్యూసెక్కుల నీటిని కాలువలోకి ఎత్తి పోసే ప్రక్రియను, అసిస్టెంట్ ఇంజనీరింగ్ విద్యుత్ ఆపరేషన్ విభాగాన్ని కలెక్టర్ పర్యవేక్షించారు. నీరు ఎలా వచ్చిందో క్షుణ్ణంగా తెలుసుకున్నారు. పాలేరు నుంచి జుజ్జుల్రావు పేట వైపు కట్ట చివరి వరకు నడిచి కట్ట పటిష్టతను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పాలేరు ఎడమ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్న రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు తప్పనిసరిగా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. పాలేరు ఎడమ కాల్వ ద్వారా 2500 నుంచి 3000 క్యూసెక్కుల సాగునీటి విడుదల చేస్తున్నామని, ప్రస్తుతం 10.9 అడుగుల ప్రవాహం మేర నీరు విడుదల అవుతుందని అన్నారు. క్రమక్రమంగా నీటి ప్రవాహం పెంచుతూ ఆయకట్టుకు నీరు విడుదల చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వానాకాలం పంట సంరక్షణ కోసం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట నీటిపారుదల శాఖ ఇఇ అనన్య, కూసుమంచి తహసీల్దార్ సురేష్, అధికారులు తదితరులున్నారు.

## మహిళలలో పోరాట స్ఫూర్తిని నింపిన ధీరవనిత చాకలి ఐలమ్మ

### మెడికల్ ఆఫీసర్ కృపాఉషశ్రీ





**తిరుమలాయపాలెం/ సెప్టెంబర్ 26/నీలగిరి వార్త:**
తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళలలో పోరాటం స్ఫూర్తిని నింపిన ధీరవనిత,దొరలకు వ్యతిరేకంగా భూమికోసం, విముక్తి కోసం పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని మెడికల్ ఆఫీసర్ కృపా ఉషశ్రీ అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్కిన్ డాక్టర్ అమర్ సింగ్, డాక్టర్ నాగేశ్వరరావు,డాక్టర్ సురేష్,ఆఫీసు సూపర్డెంట్ సాగర్,ఆయుష్ డాక్టర్ కనక మహాలక్ష్మి ,హెడ్ నర్స్ ఇందిరా, రాజేశ్వరి, దయా మణి,సూపర్ వైజర్ కుమారి,వైద్య సిబ్బంది,ఆరోగ్య మిత్ర తదితరులు పాల్గొన్నారు.

## సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమ పోస్టర్ను ఆవిష్కరిస్తున్న పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**నీలగిరి వార్త/ జిన్నారం.**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు సమీపంలో బీరంగూడ మల్లికార్జున స్వామి దేవాలయం నందు భారత్ బుక్ ఆఫ్ రికార్డ్ 108 మంది కళాకారుల చే బృంద నృత్య ప్రదర్శన కరపత్రాన్ని పటన్చేరులోని తన నివాసంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది,అనంతరం గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో వివిధ రంగాల్లో ప్రతిభను కనబరిచి 108 భారత్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ ఆయా రంగాల్లో సాంప్రదాయ బద్ధంగా భారతదేశ సంప్రదాయాన్ని గౌరవాన్ని కాపాడుతూ సాంస్కృతిక కళల్ని ప్రదర్శిస్తూ కలలకు ప్రాణం పోస్తూ భారతీయ సాంప్రదాయ కలల్ని కాపాడే చిన్నారి చిన్నారులకు సమాజంలో సామాజిక కార్యక్రమాలతో సమాజ శ్రేయస్సును కోరుకొని పనిచేస్తున్న వ్యక్తులను గుర్తించి వివిధ రంగాల్లో ప్రతిభను సాధించి సమాజానికి స్ఫూర్తిగా నిలబడే వ్యక్తులను గుర్తించి లంబోదర కల్చరల్ అకాడమీ, భవాని కూచిపూడి నర్తనశాల , సమిష్టిగా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతిభావంతులకు అవార్డు ప్రధాన కార్యక్రమాన్ని తలపెట్టి నన్ను ఆహ్వానిస్తున్నందుకు సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.
శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ శ్రీ భవాని కూచిపూడి నర్తనశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న, వరల్డ్ కూచిపూడి డాన్స్ డే పురస్కరించుకొని భారత్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం కొరకు 108 కళాకారులాచే బృందనాట్య ప్రదర్శన ఉంటుంది అన్నారు. శ్రీ భవాని కూచిపూడి నర్తనశాల వ్యవస్థాపకురాలు నాట్య మయూరి భవాని రవికుమార్ శ్రీ లంబోదర కల్చర్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు నాట్య డాక్టర్ లాస్య అశోక్ నక్క, ఆర్గనైజర్స్ రవికుమార్ ,డాక్టర్ కళా అశోక్ నక్క అంతర్జాతీయ కళాకారులు వీరి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడుతుందని, తమ తమ పేరును నమోదు చేసుకోవడానికి సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 9666343567 అడ్మిషన్ చివరి తేదీ 5-10-2024,నిర్వహించే తేది 27-10-2024. అన్నారు.



## చిట్యాల స్ఫూర్తితో మహిళలు హక్కుల సాధనకు పోరాడాలి



### బీసీ సంక్షేమ శాఖ అధికారి జ్యోతి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 26:**
వీరవనిత , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తి తో మహిళలు తమ హక్కుల సాధనకు పోరాటాలు చేయాలని బీసీ సంక్షేమ శాఖ అధికారి జ్యోతి అన్నారు. గురువారం వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో అ సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి అధ్యక్షతన జరిగిన చిట్యాల ఐలమ్మ జయంతి సభలో జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళలు పోరాటాల ద్వారానే తమ సాధికారతను సాధించగలరని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వపరంగా మహిళలకు లభించే సంక్షేమ పథకాల ను సద్వినియోగం చేసుకునేందుకు తోటి మహిళలను చైతన్య పర్చాలని పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథి ప్రముఖ హృద్రోగా వైద్య నిపుణులు , ప్రముఖ సామాజిక ఉద్యమ నాయకులు ఎం.ఎఫ్. గోపీనాథ్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం పెట్టి చాకి విముక్తి కోసం పోరాడిన చరిత్ర ను మహిళలు విస్తృతంగా అధ్యయనం చేయాలని సూచించారు. ద్వారా తమ సమస్యల సాధనకు పాటుపడాలన్నారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్. నజిమా మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ ను తమ రోల్ మోడల్ గా చేసుకొని మహిళలు మహిళా సమస్యలపై సంఘటిత ఉద్యమాలు తలపెట్టాలని పేర్కొన్నారు. తొలుత కార్యక్రమం ప్రారంభం సందర్భంగా చిట్యాల ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ శాఖ అధికారి జ్యోతి . డాక్టర్ గోపీనాథ్ , వీరనారీ మణుల ఆశయ సాధన సమితి నాయకులు కేక్ కట్ చేసి , చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠిక చదివి , రాజ్యాంగ పరిరక్షణ అంశంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వీరనారీ మణుల ఆశయ సాధన సమితి గౌరవ సలహాదారులు పుల్లూరి నాగయ్య , ప్రత్యేక ఆహ్వానితులు గుంతెటి వీరభద్రం , జంగిపల్లి రవి , సమితి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు జాన్ బీ,కల్పన ,జ్యోతి ,చందు, లక్ష్మి, భవాని, భావన ,శ్రీదేవి , దీనకుమారి ,లలిత, స్వాతి, మంజుల, పద్మ , బి ఝాన్సీ , వీరన్న ,శ్రీనివాస్ నాయక్, రవీందర్ నాయక్ ,గాయకులు ఫక్రుద్దీన్, రమ ,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్ విద్యార్థులు చదువులో రాణించాలి

### లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ

### టెన్త్ లో ప్రథమ ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారికి ప్రైజ్ మనీ

### చేగుమ్మ ఉన్నత పాఠశాలకు శ్రీదేవి ఆసుపత్రి ఔదార్యం





**కూసుమంచి, నీలగిరి వార్త సెప్టెంబర్ 26:**
ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తూ చదువులలో రాణించాలని లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, రీజనల్ చైర్పర్సన్ డిసిపిరావులు అన్నారు. మండల పరిధి లోని చేగుమ్మ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, ఆయన సతీమణి శ్రీదేవి హాస్పిటల్ అధినేత డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి 37వేల రూపాయల ఆర్థిక సహకారంతో లయన్స్ క్లబ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు 125 మందికి డైరీలు, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ చూసి రాత పుస్తకాలు, నోట్స్ లు అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో రోజు రోజుకు పోటీ తత్వం పెరుగుతుందని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆ పోటీలో మరింతగా రాణించాలని కోరారు. ఈ సంవత్సరం పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ శ్రేణులలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రైజ్ మనీ ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం శ్రీదేవి హాస్పిటల్ అధినేత బొల్లికొండ శ్రీదేవి, ఖమ్మం లయన్స్ క్లబ్ సెక్రెటరీ శ్రీరామ్, ట్రెజరర్ గోవిందరావు, లయన్స్ క్లబ్ సభ్యులు విశ్వేశ్వరరావు, డి నాగేశ్వరరావు, టి హుస్సేన్ వెంకయ్య, ఎన్ శ్రీనివాసరావు గారు, రిటైర్డ్ ఎమ్మార్వో బొల్లికొండ దర్గయ్య, కుసుమంచి మండల విద్యాశాఖ అధికారి వీరస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.రాధాకృష్ణ, ఏ ఏ పి సి చైర్మన్ వి.తిరుపమ్మ, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కే సురేష్, పాఠశాల సిబ్బంది గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తెలంగాణ చరిత్ర త్యాగధనుల చరిత్ర

### అటవీ దేవాదాయ, ధర్మాదాయ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 26:**
నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని మంత్రి కొండా సురేఖ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వ మేనని,ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించేతత్వం అలవడిందన్నారు.నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా దొరలు, జమిందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు.ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధన్నారు.ఆమె స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలనే సంకల్పంతో కోటి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి గుర్తింపునిచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రేవంత్ రెడ్డి స్ఫూర్తితో సబ్బండ, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు,మెదక్ ఎంఎల్ఏ రోహిత్ రావు,నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి,ఎంఎల్ సి షేరి సుభాష్ రెడ్డి, ఎంఎల్ సి యాదవరెడ్డి,ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ,కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

### అధిక ప్రమాదాలు జరిగే ప్రాంతాల వద్ద సైన్ బోర్డులు...

### రోడ్ల పరిశీలనకు ప్రమాద పరిష్కార బృందాలు ఏర్పాటు...

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్....



**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**
రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ తెజస్ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. పోలీసు, రవాణా, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ ,జాతీయ రహదారుల సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఆర్టీసీ, మొదలగు సంబంధిత అధికారులు పాల్గొని రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టవలసిన చర్యలపై చర్చించారు. జిల్లా మీదుగా ప్రధాన జాతీయ రహదారు వెళ్తుండటం వల్ల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో హైవేపై 37 బ్లాక్ స్పాట్లను, హాని జరిగే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని 22 స్థానాలు నేషనల్ హైవే అథారిటీ 65 అధికారి పరిధిలోకి వస్తాయని, ఇక్కడ ప్రమాదాలు జరగకుండా ఈ ప్రదేశాలలో రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఎన్ హెచ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సూర్యాపేట ఆర్డీవో ఈ 20 మిగిలిన స్థాలాలను ఎన్ హెచ్ అధికారులతో కలిసి క్షేత్ర పరిశీలన చేసి నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత, ఎన్ హెచ్ ఐ 365 బిబి డిప్యూటీ మేనేజర్ రాహుల్, ఎన్ హెచ్ 65 మేనేజర్ టెక్ రాధాశ్యాం షైనీ, ఇంజనీరింగ్ నాగకృష్ణ ,ఈ ఈపి ఆర్ మాధవి, ఆర్డీవో సూర్యాపేట వేణు మాధవరావు, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ ,కోదాడ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రమాదేవి, హుజూర్నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఇంట్రా ఈఈ శ్రీనివాసరావు, రవాణా శాఖ అధికారి సురేష్ రెడ్డి, నేషనల్ హైవేస్ 65 ప్రవీణ్ రెడ్డి, పి ఆర్ డిఈ ఈ వెంకటయ్య, డిఎంహెచ్ వో కోటాచలం, సి సెక్షన్ సూపర్ డెంట్ శ్రీనివాస రాజు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ జయంతి నుంచి మిర్యాలగూడలో ప్లాస్టిక్ కవర్స్ కనిపిస్తే కఠిన చర్యలు తప్పవు: ఎమ్మెల్యే



**నీలగిరి వార్త / సెప్టెంబర్ 26నల్గొండ జిల్లా :ప్రతినిధి**
మిర్యాలగూడ ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో గత కొద్ది రోజుల క్రితం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి
నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రకటించిన ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు..

ప్లాస్టిక్ కవర్స్ మ్యానిఫ్యాక్చరింగ్ కంపనీ యాజమాన్యం మరియు ప్లాస్టిక్ కవర్స్ హోల్ సేల్ రిటైల్ స్లెల్లర్స్తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ పూర్తిగా నియంత్రించాలి అంటే మీ పాత్ర చాలా కీలకం.హానికలిగించే కవర్స్ వాడకం తగ్గలి అంటే వాటి అమ్మకం తగ్గించాలి అలాగే వాటి స్థానంలో పర్యావరణానికి హాని కలగకుండా భూమిలో సులువుగా కరిగి పోయే కంపోస్టబుల్ కవర్లు తయారీని, అమకాలు చేయడం వలన పూర్తిగా హానికలిగించే ప్లాస్టిక్ కవర్స్ కి చెక్ పెట్టగలం అని సూచించారు. అలాగే అక్టోబర్ 02 గాంధీ జయంతి నుంచి మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలు ఎక్కడ జరిగినా వరిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అక్టోబర్ 02 వ తేది నుంచి మిర్యాలగూడ నియోజకవర్గంలో కేవలం కంపోస్టబుల్ కవర్స్ మాత్రమే కనిపించాలి .హాని కలిగించే ప్లాస్టిక్ కవర్స్ ఏ వ్యాపారి అమ్మినా కొన్నా వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



### నీల నాగరాజ్ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
జిల్లా కేంద్రంలోని చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.నిజాం నిరంకుశ పరిపాలనను ఎదిరించి భూమి కోసం,వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం పారాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని,వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొన్నప్పుడే మనం ఐలమ్మ కి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజ్, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్,గిరిజన సంఘం అధ్యక్షులు వినోద్ నాయక్,ఉపాధ్యక్షుడు పూల్ సింగ్ రాథోడ్,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిరంకుశ పాలనను దొరల దౌర్జన్యాలను ఆగడాలకు వ్యతిరేకంగా ఎదిరించి నిలిచిన తెలంగాణ ధీరవనిత మహిళా లోకానికి స్ఫూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సుజాత, వైస్ చైర్ పర్సన్ ఉరుదొండ వనిత రవి, గడ్డమీది రాణి మహేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూంపల్లి గ్రామంలో పోరాటాల పొద్దుపొడుపు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్, భూంపల్లి గ్రామంలో పోరాటాల పొద్దుపొడుపు సాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రజక సంఘ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ తెగువకు స్ఫూర్తి చాకలి ఐలమ్మ అని రజక సంఘ సభ్యులు అన్నారు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న దొరల దేశం రజాకార్లను గడగడలాడించిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు కొనసాగించాలని అప్పుడు నిజం నవాబుకు రజాకార్లకు భూస్వాములకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు కొట్లాడుతున్నారు అయితే ఐలమ్మ పోరాట స్ఫూర్తితో కమ్యూనిస్టులు ఇంకిత రెట్టించిన ఉత్సహంతో ఎర్రజెండాలు పట్టుకొని రజాకార్లతో పోరాటానికి దిగుతుండగా ఈ సమయంలో తన ఇంటినే సాయుధ పోరాటానికి కార్యాలయంగా చేసింది. పాలకుర్తి దొర గడి మీద దాడి చేసి ధాన్యాన్ని 90 ఎకరాల భూమిని ప్రజలకు పంచారు చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే సాగిన సాయుధ పోరాటంలో వేలాదిమంది అమరులయ్యారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకల సందర్భంగా గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ %డ% బి గెస్ట్ హౌస్ ముందు గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె. ముజిబొద్దిన్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జాకంటి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిప్పిరి వెంకటి, గైని శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు నజీరొద్దిన్, హఫీజ్ బెగ్, గెరిగంటి స్వప్న లక్ష్మినారాయణ, కృష్ణాజిరావు, కాసర్ల స్వామి, యూత్ పట్టణ అధ్యక్షుడు చిలిమెల భానుప్రసాద్ మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జగదీష్ యాదవ్, కొత్తింటి శ్రీనివాస్ రెడ్డి,నరేష్ రెడ్డి, గోపు నర్సింలు, మనూసుర్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 25ను రద్దు చేయాలి

### డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ బూర సదానందం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ రూరల్ మరియు అర్బన్ డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జీవో 25 ను రద్దు చేసి ప్రాథమిక పాఠశాలను రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము జీవో నెంబర్ 25 ను. తీసుకువచ్చి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ మొదలు పెట్టిందన్నారు. జీవో 25 ప్రకారం1-10 మంది పిల్లలు ఉంటే ఒక ఉపాధ్యాయుడు పని చేయాలి, ఈ జీవో ప్రకారం ఉపాధ్యాయుల సర్దుబాటు చేస్తే ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉంటాడన్నారు ఉపాధ్యాయుల బోధన చేయాలంటే ఎలా సాధ్యమవుతుంది ఇది చాలా అన్యాయం ఈ విధానం ద్వారా పేద మధ్యతరగతి విద్యార్థులను పాఠశాలకు దూరం చేయడమే అవుతుందని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఈ జీవోను రద్దు పరుస్తూ ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండాలన్నారు. 40 మంది కంటే ఎక్కువ పిల్లలు ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఒక పిఎస్ హెచ్ఎం నలుగురు ఉపాధ్యాయులు ఉండాలి, ఆ విధంగా ఉన్నప్పుడు పిల్లలకు నాణ్యమైన విద్య అందించగలమని అన్నారు ఆ విధంగా ఉన్నప్పుడే ప్రాథమిక విద్య అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని ప్రభుత్వం వెంటనే జీవోను రద్దు చేయాలని భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక విద్యా హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు వంగ తిరుపతి రాష్ట్ర కౌన్సిలర్ చక్రపాణి మండల ప్రధాన బాధ్యులు ధశరథం మరియు దేశెట్టి మల్లేశం శ్రీనివాస్ యాదవ్ విష్ణు ప్రసాద్ తిరుపతి పాల్గొన్నారు.

# కిసాన్ మెన్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లా కేంద్రంలో రైల్వే స్టేషన్ రోడ్ లోని కిసాన్ మెన్ ఫ్యాషన్ షోరూమ్ ని ప్రారంభించిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రారంభించారు. అలాగే ముఖ్య అతిథిగా స్థానిక కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి మరియు కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ కామారెడ్డి మరియు పరిసర ప్రాంత ప్రజలకు కిసాన్ మెన్ నేటితరానికి నేటి ఫ్యాషన్స్ కి అనుగుణంగా ముఖ్యంగా యువకులను ఆకర్షించే విధంగా రెడీమేడ్ షర్ట్స్, టీషర్ట్స్, జీన్స్ మరియు ఫార్మల్ పాంట్స్ మరియు షూటింగ్ షర్టింగ్స్ క్లాత్ ఉన్నాయని అన్నారు. వ్యాపారంలో నాణ్యత నిబద్ధతతో ఉంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లొచ్చు అని అన్నారు. అలాగే కామారెడ్డిలో కిసాన్ మెన్ రెండో షో రూమ్ అని కామారెడ్డి మరియు పరిసర ప్రాంతం ప్రజలకు తక్కువ ధరలకే అందిస్తున్నారని తెలిపారు. అలాగే బ్రాండెడ్ షర్ట్స్ బ్రాండెడ్ పాంట్స్ అన్ని బ్రాండ్స్ ఒకే చోట లభిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మెన్ యజమాన్యం ధన్ పాల్ ప్రణయ్, ధన్ పాల్ ఉదయ్, ధన్ పాల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు మరియు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోల్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలి



### జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల అభివృద్ధి అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులతో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా ప్రచురణ, పారిశుధ్యం, ఇంటి పన్నుల వసూళ్లు, విద్యుత్ బిల్లులు, ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ వాయిదాల చెల్లింపులు, లే ఔట్స్, భవన నిర్మాణాల అనుమతులు, ఉపాది హామీ, ప్రజా పాలన, వన మహోత్సవం, మహిళా శక్తి, మరుగుదొడ్లు, ఇంకుడి గుంతల నిర్వహణ, ఫాం పాండ్స్, అమ్మ ఆదర్శ పాఠశాల తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాభ్యు దయానికి ప్రణాలికలు సిద్ధం చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాలను నిర్ణీత సమయంలో ప్రచురించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్యం పనులు నిరంతరం చేపట్టాలని, ఇంకుడు గుంతలు, ఫాం పాండ్స్ నిర్మించుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. స్వచ్ఛత హే సేవా కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేసి విజయవంతం చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద జాబ్ కార్డులు కలిగిన వారికి వంద రోజుల పనిదినాలు కల్పించాలని తెలిపారు. ఉపాధి హామీ పనులు క్రింద వ్యవసాయ అనుబంధ పనులు చేసుకోవచ్చని తెలిపారు. డ్రై డే కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని అన్నారు. గ్రామాలలో ఆస్తి పన్ను, సి.సి.చార్జీలు వసూలు లక్ష్యము కనుగుణంగా నిర్వహించాలని తెలిపారు. మహిళా శక్తి పథకం ను ఏం. పి. డి. ఓ. లు మానిటరింగ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సి.ఈ. ఓ. చందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, మండల అభివృద్ధి అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ఆలోచన శక్తి నిర్ణయ శక్తి పటిష్టం చేసుకొని తనహితం కుటుంబ హితం సమాజహితం కోసం పని చేయాలి

### ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరియ విశ్వావిధ్యాలయం అదనపు పరిపాలన అధికారిని డాక్టర్.డీకే మోహిని

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :



జర్నలిస్టులు ఆలోచన శక్తి, నిర్ణయ శక్తి పటిష్టం చేసుకొని, తనహితం, కుటుంబ హితం, సమాజహితం కోసం పని చేయాలని ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరియా విశ్వావిధ్యాలయం అదనపు పరిపాలన అధికారిని డాక్టర్.డీకే మోహిని అన్నారు. గురువారం సాయంత్రం రాజస్థాన్ రాష్ట్రం లోని మౌంటాబులోని ఆనంద్ సరోవర్ ఆడిటోరియంలో ఆధ్యాత్మిక సాధికారితపై నిర్వహించిన జాతీయ స్థాయి మీడియా కాన్ఫరెన్స్ 2వ సెషన్స్‌కు హాజరై మాట్లాడుతూ మంచి ఆలోచనతో మంచి చేయాలనే దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. దుక్కాన్ని పెంచే వార్తలకు దూరంగా ఉండాలన్నారు. అనేక మానసిక వత్తిళ్లకు గురయ్యే జర్నలిస్టులు రాజయోగం చేయడం ద్వారా అందంతో పాటు ఎనర్జీని పొందుతారన్నారు. రోడ్లపై వెళ్తున్నప్పుడు ఉండే నిర్ణయ శక్తి ఎలా వుంటుందో నిత్య జీవితంలో అలాగే ఉండాలన్నారు. మీడియా వింగ్ వైస్ చైర్మన్ ఆటం ప్రకాష్ మాట్లాడుతూ జర్నలిస్ట్‌లకు సమాజంపై పూర్తి అవగాహన ఉండాలని, సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. జర్నలిస్ట్ లు మొదటి సారి ఎక్కడికి వచ్చారనుకుంటే పొరపాటే అని, 5000సంవత్సరాల క్రితం వచ్చి వెళ్లిన వారే అన్నారు. మనిషి ఆత్మ, మళ్ళీ మానవ జీవంలోకే ప్రవేశిస్తుంది తప్ప ఏ జంతు జలాల శరీరం లోకి ప్రవేశించదన్నారు. ఇక్కడికి వచ్చారంటే గత జన్మలో యిక్కడికి మీరు వచ్చి వెళ్లారన్నారు. మహాభారతం మళ్ళీ రిపీట్ అవుతుందన్నారు. మీడియా వింగ్ ముంబై నేషనల్ వింగ్ కో-ఆర్డినేటర్ బికే నీకుంజ్ మాట్లాడుతూ..సమాజ హితం కోసం జర్నలిస్టులు పని చేస్తున్నారని, జర్నలిస్ట్ ల సంక్షేమం ముఖ్యం అన్నారు. ఎన్నో వత్తిళ్లతో వృత్తిలో తిరిగే జర్నలిస్టులు ప్రతి రోజు మెడిటేషన్, యోగ చేయాలన్నాను. ఈ కార్యక్రమంలో సబ్ జోన్ ఇంచార్జి నళిని, జాతీయ ఉమెన్ వింగ్ కో-ఆర్డినేటర్ డాక్టర్.సబితా, ఆధ్యాత్మిక గేయకారుడు బికే. యుగరథన్ తో పాటు దేశ నలుమూలల నుండి జర్నలిస్టులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో ని కామారెడ్డి జిల్లా కు చెందిన జర్నలిస్టులు వి.రాజేందర్ నాథ్, ఎల్. సత్యనారాయణ, సురేష్, శివ శంకర్, ఆకుల శేఖర్, బ్రహ్మకుమారి రాజయోగ టీచర్ బీకె. సంతోషి ఆధ్వర్యంలో 5రోజుల పాటు జరిగే జాతీయ జర్నలిస్ట్ కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# చాకలి ఐలమ్మ విగ్రహంకు పూలమాలవేసి జన్మదిన వేడుకలు జరిపిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు



నీలగిరి వార్త:సెప్టెంబర్ 26
ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఈరోజు అనగా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఎల్లారెడ్డి టౌన్ లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది. .

# నిర్ణీత గడువులోగా సి.ఏం.ఆర్. సరఫరా చేయని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
నిర్ణీత గడువులోగా సి.ఏం.ఆర్. సరఫరా చేయని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున కలెక్టర్ ఛాంబర్ లో పౌరసరఫరాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఈ నెల 30లోగా సరఫరా చేయని పక్షంలో అపరాధ రుసుము విధించడంతో పాటు, వచ్చ వానా కాలంలో ధాన్యం కేటీయింపులు జరుగవ నీ తెలిపారు. ఖరీఫ్ సీజన్ 2021-22, 2022-23 డిఫాల్ట్ అయిన మిల్లులపె క్రిమినల్ చర్యలు, రెవెన్యూ రికవరీ యాక్ట్ క్రింద చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారి రాజేందర్, సహాయ పౌర సరఫరాలశాఖఅధికారి నరసింహా రావు, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

# తెలంగాణ మహిళల ఆత్మాభిమానానికి, ఆత్మగౌరవానికి, తెగువకు ప్రతిరూపం చాకలి ఐలమ్మ

### ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్.



నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం ఈరోజు చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా లింగంపేట్ మండలం కోర్పోల్ గ్రామం నందు జరిగిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని, నివాళులు అర్పించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ .

# క్రీడోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన శాసనసభ్యులు మదన్ మోహన్



నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా గాంధారి మండలం వివిధ గ్రామాల పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు మార్చ్ ఫాస్ట్, నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ క్రీడల కార్యక్రమం పేట్ సంగెం గ్రామంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమం చూస్తూ ఉంటే ఎమ్మెల్యే ఎర్రపహడ్ లో చదువుకున్న రోజుల్లో ఆనాటి ఎమ్మెల్యే తాడూరి బాలాగౌడ్ అతిథిగా వచ్చి జిల్లా పరిషత్ పాఠశాలలో కూడా ఇలాగే పోటీలను ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేసారు. ఈ గ్రామాల నుండి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. ఇటీవల గాంధారి మండల కేంద్రంలో క్రీడా మైదానం మంజూరు చేసిన విషయాన్నీ గుర్తు చేసారు. నియోజకవర్గంలో క్రీడల్లో రాణించే విద్యార్థులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.